సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
26.10.2025



ఆదివారం అనుబంధం

# దేశ రాజధానిలో కృత్రిమ వర్షం

సూర్య
www.suryaa.com
26.10.2025
ఆదివారం అనుబంధం

## చైర్మన్‌తో ముఖాముఖి

**బంగారం సీన్ రివర్స్.. ఒక్క రోజులో రూ. 30,000 ధమాల్ అయినట్టు వార్తలు వస్తున్నాయి. సామాన్యులకు మళ్లీ బంగారం ధర అందుబాటులోకి వస్తుందంటారా? రానున్న రోజులలో మరింత ధర తగ్గుతుందని ఆశించవచ్చా. మీరేమంటారు?**

**పట్నాన రాజశేఖర్, విశాఖపట్నం, ఏపీ**

అవును రాజశేఖర్ గారూ...మీరన్నది వాస్తవమే.... బంగారం ధరలు గత కొన్ని రోజులుగా పరుగు పందెంలా దూసుకెళ్లాయి. అమెరికా మార్కెట్లో ఒక ఔన్స్ (సుమారు 31.2 గ్రాములు) బంగారం ధర ఏకంగా 4395 డాలర్ల ఆల్ టైమ్ రికార్డు స్థాయిని తాకింది. అయితే, పసిడి ప్రియులు ఆ రికార్డును ఆస్వాదించే లోపే, ధరలు ఒక్కసారిగా తలకిం దుల య్యాయి. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే బంగారం ధరలు ఊహించని విధంగా పతనమ య్యాయి. 4395 డాలర్ల గరిష్టం నుంచి చూస్తే, ప్రస్తుత పతనం 4050 డాలర్ల స్థాయికి చేరుకుంది. అంటే, కేవలం 48 గంటల్లో బంగారం ధర దాదాపు 340 డాలర్లు తగ్గిపోయింది.

70,000లకే తులం బంగారం" అంతర్జాతీయ మార్కెట్లో ఈ 340 డాలర్ల పతనం భారతీయ కరెన్సీలో చూస్తే, ఇది రూ. 30,000 వరకు తగ్గినట్లుగా గమనించవచ్చు. దీనిని మనకు సుపరిచితమైన 10 గ్రాముల కొలతలో చూస్తే, కేవలం రెండు రోజుల వ్యవధిలో బంగారం ధర దాదాపు రూ. 10,000 చొప్పున పతనమవడం బంగారం మార్కెట్లో అతిపెద్ద రోజువారీ పతనంగా నిలిచింది. 2020 తర్వాత ఇంతటి భారీ పతనం ఇదే కావడం గమనార్హం. పతనం వెనుక కారణాలేంటి? బంగారం ధరలు ఈ విధంగా ఒక్కసారిగా తగ్గడానికి ప్రధానంగా మూడు కారణాలను నిపుణులు చెబుతున్నారు.అమెరికా డాలర్ ఇండెక్స్ విలువ గరిష్ట స్థాయికి చేరుకుంది. డాలర్ బలపడినప్పుడు, దాని విలువకు విరుద్ధంగా ట్రేడ్ అయ్యే బంగారం ధరలు తగ్గడం సహజం. ఈ సంవత్సరం ప్రారంభం నుంచి బంగారం ధర దాదాపు 60 శాతం పెరిగింది. ఈ భారీ పెరుగుదల తర్వాత, పసిడి ధరలు 'ఓవర్ బాట్' (అతిగా కొనుగోలు చేసిన) స్థానానికి చేరుకున్నాయని నిపుణులు విశ్లేషించారు. దీంతో, చాలా మంది ఇన్వెస్టర్లు భారీ లాభాలను బుక్ చేసుకోవడానికి అమ్మకాలు చేపట్టారు.

డోనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షి జింపింగ్ మధ్య సమావేశం జరుగుతుందనే వార్తలు మార్కెట్లలో విశ్వాసాన్ని పెంచాయి. దీంతో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడి అయిన బంగారం నుంచి వైదొలగి, రిస్క్ ఉన్న ఇతర మార్కెట్లవైపు దృష్టి సారించారు.రాబోయే అమెరికా వినియోగదారుల ధరల సూచీ నివేదిక కూడా బంగారం ధరలను ప్రభావితం చేయనుంది. బంగారం ధరలు రికార్డు స్థాయి నుంచి భారీగా తగ్గడం కొనుగోలు చేయాలనుకునే వారికి కొంత ఊరట కలిగించే అంశమే అయినా, ఈ పతనం ఎంతవరకు కొనసాగుతుందో చూడాలి.

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేస్తుందనే విషయాన్ని మోడీ తనతో చెప్పారని పదే పదే చెపుతున్నారు. ఇది వాస్తవమేనా? మరు ఈవిషయంలో ఎలా స్పందిస్తారు?**

**- గరిమెళ్ల .నీరజ, హైదరాబాద్**

మీరు చెప్పింది వాస్తవమే నీరజగారు... రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేస్తుందని ఈ ప్రక్రియ దశలవారీగా సాగుతుందని, ఏడాది చివరి నాటికి రష్యా నుంచి చమురు దిగుమతులు దాదాపు జీరోకు చేరుతాయని ట్రంప్ అంచనా వేశారు. ప్రస్తుతం భారత్ దిగుమతి చేసుకుంటున్న మొత్తం చమురులో రష్యా వాటా 40 శాతంగా ఉంది. అకస్మాత్తుగా రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ ఆపలేకపోవచ్చని, ఈ సంవత్సరం చివరి నాటికి దశలవారీగా ఇది అమలులోకి వస్తుందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఈ కొనుగోళ్లు దాదాపు జీరో స్థాయికి చేరకుంటాయని వ్యాఖ్యానించారు. దాదాపు 40 శాతం చమురు కొనుగోళ్లను భారత్ తగ్గిస్తుందని పునరుద్ఘాటించారు. ఈ విషయంపై ప్రధాని మోదీ తనకు మాటిచ్చాడని వివరించారు. పనిలో పనిగా భారత్ ఎంతో గొప్ప దేశమని ఆయన ప్రశంసించారు. %ూశ్రీంశీ =ఖు౯% "ఏపీలో వర్క్ ఫ్రమ్ హోంపై అప్డేట్..! అప్లై చేసుకున్న వారికి త్వరలో..!" అంతకు ముందు- రష్యాలోని రెండు అతిపెద్ద చమురు కంపెనీలైన రోస్నెఫ్ట్ (%=శీంఅవట్%), లుకోయిల్ (%ూబఎశీఱశ్రీ%) లపై అమెరికా ఆంక్షలు విధించింది. క్రెమ్లిన్ యుద్ధ యంత్రాంగానికి నిధులు సమకూరుస్తున్నందుకు ఈ చర్య తీసుకున్నట్లు అమెరికా ట్రెజరీ డిపార్ట్మెంట్ ప్రకటించింది. ఉక్రెయిన్లో శాంతి ప్రక్రియకు రష్యా తగినంత నిబద్ధత చూపట్లేదని, అందుకే ఈ ఆంక్షలను విధించినట్లు పేర్కొంది. ఈ ఆంక్షలు రష్యా ఇంధన రంగాన్ని దెబ్బతీస్తాయని, తద్వారా ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతుందని తెలిపింది. ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కు సంబంధించినవి రోస్నెఫ్ట్, లుకోయిల్ కంపెనీలు. క్రూడాయిల్, సహజ వాయువు నిక్షేపాలను అన్వేషించడం, వాటిని వెలికి తీయడం, శుద్ధి- రవాణా, విక్రయాల వంటి కార్యకలాపాల కొనసాగిస్తోన్నాయి. రష్యాలో అతిపెద్ద క్రూడాయిల్ కంపెనీలుగా గుర్తింపు తెచ్చుకున్నాయి. ఈ రెండింటిపై ఆంక్షల వేటు వేసింది అమెరికా. దీనికి గల కారణాన్ని కూడా వివరించింది. యుద్ధానికి శాంతియుత పరిష్కారం కోసం అమెరికా కృషి చేస్తోందని, దీనికి విఘాతం కలిగేలా రష్యా నిధులను సమకూర్చుకుంటోందని వ్యాఖ్యానించింది. ఈ శాంతి చర్చలనేవి రష్యా చిత్తశు ద్ధిపైనే ఆధారపడి ఉంటాయని పేర్కొంది. ఇదే విషయాన్ని విలేకరుల సమావేశంలో కూడా ప్రస్తావించారు డొనాల్డ్ ట్రంప్.



**నూకారపు సూర్య ప్రకాశరావు**
చైర్మన్, సూర్య తెలుగుదినపత్రిక

## లెజెండ్

# గొప్ప భావుకుడైన తెలుగు కవి, రచయిత రావూరి భరద్వాజ



(గతవారం తరువాయి)

పాకుడురాళ్ళు నవల, కేవలం మంజరిగా మారిన మంగమ్మ కథ మాత్రమే కాదు, తెలుగులో సినిమా నిర్మాణం ఊపందుకున్న రోజుల్లో ఆ పరిశ్రమలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిదీ కూడా. ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుం టూ కూడా, అవసరార్థపు స్నేహాలు నటించే ఇద్దరు అగ్ర హీరోలు, అగ్ర నాయికగా ఎదిగాక, అగ్ర హీరోలతో నటించనని ప్రకటించి కొత్త నాయ కులని పరిచయం చేసే నాయిక, సినిమా వాళ్ళని బెదిరించి పబ్బం గడుపుకునే సినీ విలేఖరి, ఇలా ఎందరెందరిదో కథ ఇది.

**నవలా స్వరూపం....**కథా స్థలం గుంటూరు సమీపంలో ఓ పల్లెటూరు. కథా కాలం పద్య నాటకాలు అంతరించి, సాంఘిక నాటకాలు అంతగా ఊపందు కోని రోజులు. నాటకాలంటే ఆసక్తి ఉన్న మాధవరావు, రామచంద్రం కలిసి 'నవ్యాంధ్ర కళామండలి' ప్రారంభించి, సాంఘిక నాటకాలు ప్రదర్శించాలి అనుకుంటారు. వాళ్ళ నాటకాల్లో స్త్రీ పాత్రలు ధరించడం కోసం వస్తుంది పదిహేనేళ్ళ మంగమ్మ. బళ్ళారి రాఘవ ట్రూపులో పనిచేశానని చెప్పుకునే నాగమణి పోషణలో ఉంటుంది మంగమ్మ. అప్పటికే మంగమ్మ మీద సంపా దన ప్రారంభించిన నాగమణి, నాటకాల్లో అయితే ఎక్కువ డబ్బు రాబట్టుకో వచ్చునని ఈ మార్గం ఎంచుకుంటుంది. మాధవరావు-రామచంద్రం తర్ఫీదులో మంచి నటిగా పేరు తెచ్చుకుంటుంది మంగమ్మ. కళామండలి కి మంచి పేరు రావడంతో, నాగమణి కి కొంత మొత్తం చెల్లించి మంగమ్మని చెర విడిపిస్తారు మిత్రులిద్దరూ.

కొంతకాలానికి కళామండలి మూతపడే పరిస్థితి వస్తుంది. మంగమ్మ, నాగమణి 'కంపెనీ' కి తిరిగి వెళ్ళిపోదాం అనుకుంటూ ఉండగా మద్రాసు నుంచి వచ్చిన పాత మిత్రుడు చలపతి తనో సినిమా తీస్తున్నాననీ, మంగమ్మ అందులో నాయిక అనీ చెప్పి ఆమెని మద్రాసు తీసుకెడతాడు. చలపతి సినిమా తీయకపోయినా, మంగమ్మకి వేషాల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తాడు. స్వతహాగా తెలివైనదీ, మగవాళ్ళని కాచి వడపోసినదీ అయిన మంగమ్మ సైతం -మొదట్లో ఆసక్తి చూపకపోయినా, సినిమా హీరోయిన్ల వైభవం, ఐశ్వర్యం చూశాక తనుకూడా హీరోయిన్ కావాల్సిందే అని నిర్ణయించుకుని తీవ్రంగా ప్రయత్నాలు మొదలుపెడుతుంది. ఈ క్రమంలో, ఓ సిద్ధాంతి సూచన మేరకు తన పేరు మంజరి గా మార్చుకుంటుంది. వేషాలు రానప్పుడూ, చివరివరకూ వచ్చి జారిపోయినప్పుడూ మంజరి నిర్ణయం మరింత పదునెక్కుతూ ఉంటుంది.

మెల్లగా అవకాశాలు సంపాదించుకుని, నాయికగా పేరు తెచ్చుకుని తక్కువ కాలంలోనే అగ్రశ్రేణి నాయిక అవుతుంది మంజరి. అనుకున్నది సాధించాక ప్రపంచాన్ని లెక్కచెయ్యదు మంజరి. చలపతిని కేవలం ఓ సెక్రటరీగా మాత్రమే చూస్తుంది. నిర్మాతలని అక్షరాలా ఆడిస్తుంది. అయితే, తనని తీర్చిదిద్దిన మాధవరావు-రామచంద్రం మీద, కష్టకాలంలో తనని ఆదుకున్న వాళ్ళమీదా అంతులేని కృతజ్ఞత చూపుతుంది మంజరి. అగ్రహీరోలతో కయ్యం పెట్టుకుని, దానివల్ల తనకి పోటీగా మరో నాయిక తయారవుతున్నప్పుడు కయ్యాన్ని నెయ్యంగా మార్చుకున్నా, తనని సినిమా నుంచి తీసేయాలని ప్రయత్నించిన నిర్మాతకి ఊహించని విధంగా షాక్ ఇచ్చినా మంజరికి మంజరే సాటి అనిపిస్తుంది. గుర్రాప్పం దాల మీద లక్షలు నష్టపోయినా కొంచం కూడా బాధ పడదు కానీ, ఎవరన్నా డొనేషన్ అంటూ వస్తే రెండో ఆలోచన లేకుండా తిప్పి పంపేసి మళ్ళీ రావొద్దని కచ్చి తంగా చెప్పేస్తుంది. తెలుగులో అగ్రస్థానంలో ఉ ండగానే, హిందీ అవకాశాల కోసం ప్రయత్నాలు మొదలుపెడు తుంది మంజరి. ఇందుకోసం తన కాంటాక్ట్స్ ని తెలివిగా వాడుకుంటుంది. భారదేశం తరపున సాంస్కృతిక రాయబారిగా అమెరికా వెళ్ళిన తొలి తెలుగు నటి మంజరి. అక్కడ మార్లిన్ మన్రో ని కలుసుకున్న మంజరి, సిని నాయికలందరి జీవితాలూ ఒకేలా ఉంటాయన్న సత్యాన్ని తెలుసుకుంటుంది.

**అవార్డులు...**రావూరి భరద్వాజకు 1980లో ఆంధ్ర విశ్వవిద్యాలయం, 1987లో జవర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, 1991లో నాగార్జున విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేసి గౌరవించాయి.

1) 1980 - కళాప్రపూర్ణ - ఆంధ్ర విశ్వవిద్యాలయం.
2) 1983 - కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం.
3) 1985 - సోవియట్ భూమి నెహ్రూ పురస్కారం ఇనుక తెర వెనకకు లభించింది.
4) 1987 - రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు
5) 1987 - తెలుగు కళాసమితి కె.వి.రావు, జ్యోతిరావు అవార్డు
6) 1997లో తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాహిత్యలో విశిష్ట పురస్కారం
7) 2007 - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళారత్న అవార్డు
2008 - లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారం (వినూత్న సాహితీ ప్రక్రియ కల్పించినందుకు, డిసెంబరు 4 వ తేదీన ప్రకటించారు)
9) 2011 - కేంద్ర సాహిత్య అకాడమీ, వంగూరి ఫౌండేషన్, గోపీచంద్ జాతీయ సాహిత్య పురస్కారాలు.
10) 2012 - జ్ఞానపీఠ అవార్డు తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన బహుముఖమైన కృషికి దక్కింది.

## పాఠకుల లేఖలు




### ముఖచిత్ర కథనం

దీపావళి సందర్భంగా లక్ష్మీ పూజ కోసం పుస్తకాలు వెతుకుతున్న మాకు ఆదివారం అనుబంధంలో ప్రచురించిన పూజా విధానం ఎంతో ఉపయుక్తంగా ఉంది. వివరిస్తూ సాగిన వ్యాసం ముఖచిత్ర కథనంగా రావటం ఆనందంగా ఉంది. ప్రచురించినందుకు ధన్యవాదాలు, రచయితకు, ప్రచురణ కర్తలకు కృతజ్ఞతలు అనేక అంశాలను, మాకు తెలియని వాటిని విపులంగా, వివరంగా వివరిస్తూ ంయాజమాన్యానికి ధన్యవాదాలు. సందర్భానుసారంగా మీ కథనాలు బాగున్నాయి. ఇదే పంథా కొనసాగించండి.

**మండపాక శ్రీధర్, పాలకొండ**
**ముప్పాళ వెంటకట రమణ, శ్రీకాకుళ-కస్తూరి శివరావు, విజయవాడ**
**-చినవీరభద్రుడు కణపాక, హైదరాబాద్**

### సినిమా రివ్యూలు

వారం వారం విడుదలవుతున్న సినిమాలపై మీ విశ్లేషణ బాగుంది. ధన్యవాదాలు. ఓటిటి సినిమాలపై కూడా విశ్లేషణ చేయటం హర్షణీయం.

**- ఎలకల రవికుమార్, విశాఖపట్నం**
**- లింగమనేని రాజేష్, అనపర్తి**
**-వాడపల్లి గణేష్ కుమార్ హైదరాబాద్**

### బుడత బాగున్నాడు

చిన్నారి ప్రపంచంలా ప్రచురిత మవుతున్న బుడత పేజీలో చిన్నారులకు వుపయుక్తంగా రచయితలు రాస్తున్న కథలు బాగున్నాయి. అలాగే పజిల్స్ విజ్ఞాన వంతంగా ఉన్నాయి. తెలుగువారి శతకాలు, పద్యాలు అప్పుడప్పుడు మిస్ అవుతున్నాం. తప్పక ప్రచురించండి

**-కోరుట్ల రమాదేవి, తెనాలి**
**-మక్కామల పద్మావతి, హైదరాబాద్**

## నవకవిత్వం

### బోసిపోతున్న పల్లె

బోసిపోతున్న పల్లె
గాంధీజీ కలలకు ప్రతిరూపమై
దేశానికి పట్టుకొమ్మై
గ్రామ స్వరాజ్యానికి నెలవై
అన్నదాతలకు జన్మభూమియై
పాడిపంటలకు సంపన్నమై
ప్రకృతి రమణీయతలకు స్థానమై
కులవృత్తులకు ఆధారమై
కళలకు కాణాచియై
భాసిల్లిన ఒకనాటి పల్లె%ా
%నేడు పెరుగుతున్న ఆధునికత
ఆవరిస్తున్న పట్టణ ఛాయలు
మారుతున్న జీవనశైలులు



పల్లెతనాన్ని,
మట్టివాసనల్ని మింగేస్తుంటే
అస్తిత్వం కోల్పోయినిస్తేజమవుతోంది!
తరుగుతున్న ఆదాయాలు
కుదేలైపోతున్నసేద్యరంగం
రైతుల అగచాట్లు,కూలీల ఇక్కట్లు
వెరసి జనాల్ని
పట్టణబాట పట్టిస్తుంటే..
గువ్వలులేని గూడుల్లా గృహాలూ
సందడులు లేని తావులుగా
వీధులూ,రచ్చబండలూ
పంటలులేని బంజరులుగా పొలాలూ
చెట్టుచేమల్లేనిప్రకృతిగా పరిసరాలూ
మిగిలిపోతున్నాయ్!
ఇప్పుడు పల్లె
%దిగులు మేఘాలు కమ్ముకున్న
దు:ఖిత స్థలి!
తరతరాల అందచందాలు కోల్పోయి
తారలు లేని ఆకాశంలా బోసిపోతున్న
గతకాలపు వైభవ తల్లి..!!

**-పి.వి.ప్రసాద్, 9440176824**

### దీపావళి వెళ్ళిపోయింది

పాటల తోటలో
సంచరిస్తూ
పదపదాల్ని ఎద మూలాల్లోకి
ఎగదోస్తూ నేను .
బాణాసంచా పేలుస్తూ విసిరేస్తూ
కాలుష్యంలో కాలుతూ
హుషారుగా వాళ్ళు .
దీపావళి నాది
దివాళీ ఎరుక తెలియని
దివాళా వారిది .
మబ్బులు ముసుగేసి
కొద్ది చినుకులు
అలా విరిసిన జ్యోతులపై రాలి



మరింత కాంతిని జోడించాయి
దీపాల వరసలో దిశలన్నీ
కాంతల కాంతులే !

**మండాది గోపీనాథ్**
**- 98850 45344**

# శాస్త్రవేత్త - పత్తి వంగడాల సృష్టికర్త ప్రొఫెసర్ మారెడ్డి రంగారెడ్డి(1936 - 1990)

క్రమశిక్షణ.... అంకితభావం.... కష్టపడే తత్త్వం.... వెరసి - వ్యవసాయక శాస్త్రవేత్త మారెడ్డి రంగారెడ్డి.వీరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యా ల యంలో శాస్త్రవేత్తగా తన బాధ్యతలు కొనసాగిస్తూ రైతుల మనిషిగా పేరుపొందాడు . ముఖ్యంగా కుటుంబం, ఉద్యోగం, ఇది మాత్రమే తన జీవితంగా కాకుండా.... రైతుల కోసం ఏదో చేయాలని తపిస్తూ, రైతులతోనే ఎక్కువ సమయం గడపడానికి ఇష్టపడిన అరుదైన ఉత్తమ ఉద్యోగి రంగారెడ్డి.




**పరిచయం** ప్రకాశం జిల్లా కంభంలో 1936 ఏప్రిల్ ఒకటవ తేదీన సాధారణ రైతు కుటుంబంలో రంగారెడ్డి జన్మించాడు. మారెడ్డి బాలరంగారెడ్డి - కాశమ్మ దంపతులు వీరి తల్లిదండ్రులు. వీరి సోదరుడు కోటిరెడ్డి. చిన్నతనం నుండే వ్యవసాయం మీద ఆసక్తి ఉండటంతో పాఠశాల మీద పెద్దగా ఆసక్తి కనబర్చలేదు రంగారెడ్డి. తన సోదరుడు పాఠశాలకు వెళుతుంటే, తాను మాత్రం వ్యవసాయ పొలాలు , పంటలు, పాడి, వీటి మీద అమితమైన ప్రేమ వాత్సల్యాలు కనబరుస్తూ.... .తోటి పిల్లలతో ఆడుకుంటూ.... ఉండేవాడు. ఈ క్రమంలో బాగా పెద్దవాడయ్యాక ఆలస్యంగా పాఠశాలలో చేరాడు. అగ్రికల్చర్ బిఎస్సి తర్వాత 1960 -1966 లలో వ్యవసాయ కళాశాల బాపట్ల నుండి జన్యుశాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశాడు. ఆ తర్వాత పిహెచ్.డి అవార్డు పొందారు. 1980లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవ సాయ విశ్వ విద్యాల యంలో రీసెర్చ్ అసిస్టెంట్గా తన వృత్తిని ప్రారంభించి అనతి కాలంనే అనూహ్య విజయాలు సాధించి పై మెట్టు చేరుకున్నాడు. అత్యుత్తమ పత్తి బ్రీడర్గా తనని తాను నిరూపించుకున్నాడు. ముఖ్యంగా రంగారెడ్డి మొదట ఫారెస్ట్ విభాగంలో ఉద్యోగంలో చేరినప్పటికీ, తర్వాత తనకు ఎంతో ఇష్టమైన వ్యవసాయం కోసం వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎంచుకున్నాడు.

**వృత్తిధర్మంలో** : కాటన్ స్పెషలిస్ట్, కాటన్ బ్రీడర్ వంటి వివిధ పదవులకు ఎదిగిన రంగారెడ్డి, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం నంద్యాల శాఖలో సీనియర్ సైంటిస్టుగా చాలా కాలం పనిచేసాడు. ఇక్కడి నుండే వ్యవసాయాధారిత మైన భావి భారతానికి కొత్త వంగడాలను సృష్టించాడు.ఈ క్రమంలో పత్తి , నూనె గింజలు , జొన్న, మొక్కజొన్న ,రకాల్లో దిగుబడిని పెంచే రకాలకు వీరు ప్రాణం పోసారదు.దర్శి, తెనాలి,మాధోల్, ఆదిలా బాద్, నంద్యాల్ వంటి పరిశోధనా స్టేషన్ల లో పనిచేశాడు. R.A.R.S. నంద్యాలకు ఒక గౌరవప్రదమైన స్థానం దక్కడంలో రంగారెడ్డి కృషి ప్రముఖమైనది.

కొ న ం గా న్న

**వంగడాలు :** పత్తి ప్రాజెక్టుకు ఇన్చార్జిగా, పత్తి రకాలు సంకరజాతుల అభివృద్ధిలో వీరి కృషి గణనీయమైనది. వీరు కనుగొన్న పత్తి రకాలు ప్రస్తుతం రైతుల ఆదరాభి మానాలను చూరగొంటు న్నా యి. వాటి వివ రాలు...

NA - 1280 (తెల్ల పురుగు నివారిణి )/ NA - 1325 ( నరసింహ్మ)/ NA - 920 (ప్రియ ) HYPS - 152 మహాలక్ష్మి ,విజయ లక్ష్మి , దేశవాళి రకాలైన శ్రీశైలం , అరవింద , కనుగొన్నారు. పత్తి సంకరాల్లో NHH 390, NCA 212 ,భాగ్యలక్ష్మి (ఇంటర్ స్పెసిఫిక్ హైబ్రిడ్) మొదలగుణవి. దేశీ సంకరాల్లో NCA 176, NCA 205, NCA 212. మొదలగునవి.

న్యూక్లియస్ & ఫౌండేషన్ సీడ్ ప్రొడక్షన్, మంచి నాణ్యమైన న్యూక్లియస్ & బ్రీడర్ సీడ్స్ ఉత్పత్తి చేయడం ద్వారా వీరు దేశానికి సహాయం చేసిన శాస్త్రవేత్తల వరసలో నిలబడ్డాడు. వీరి కృషి పట్టుదలకు నిదర్శనాలు.వీరి పరి శోధనా ఫలితాలు రైతుల పాలిట వరమే అయ్యాయి. వీరు సృష్టించిన రకాలు అధిక దిగుబడికి లాభాలకు ఆమోదయోగ్యంగా ప్రయోగశాలల నుండి నాణ్యతా గుర్తింపును సంపాదించు కున్నాయి. RARS నంద్యాల్లో రంగారెడ్డి కృషి ఫలితంగా ఉద్భవించిన 1) HYPS - 152 ( Big Boll & Good Staple Length ) / 2) NA 1325 (నరసింహ)

ఈ రెండు రకాలు కాటన్ హైబ్రిడ్ సీడ్ ప్రొడక్షన్లో తల్లిదండ్రులుగా విస్తృతంగా ఉపయో గించబడుతున్నాయి. విత్తన పరిశ్రమల చేత కాటన్ హైబ్రిడ్ విత్తనోత్పత్తిలో నోటిఫై చేయని HYPS152 పేరెంట్గా విస్తృతంగా ఉపయోగించబడుతున్న పరిస్థితుల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పత్తి పండించే రైతులు వీటి కారణంగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు.

**జాతీయ స్థాయిలో కథనాలు** :జాతీయ అంతర్జాతీయ పత్రికల్లో రంగారెడ్డి గారి శాస్త్రీయ కథనాలు ప్రచురించబడ్డాయి. వీరి వ్యాసాలు సంబంధిత పరిశోధనా సంస్థలకు , విత్తన పరిశ్రమలకు, వ్యవసాయ సంఘాలకు, తద్వారా దేశవ్యాప్త రైతులకు మార్గదర్శకత్వం వహించాయి.

**రేడియో కార్యక్రమాలు** రంగారెడ్డి ఎప్పటికప్పుడు ఆల్ ఇండియా రేడియోలో రైతులకు తన ప్రసంగాల ద్వారా సలహాలు సూచనలు ఇచ్చేవాడు. ఆల్ ఇండియా రేడియో రంగారెడ్డి గారితో వ్యవసాయానికి సంబంధించి ప్రత్యేక కార్యక్రమాలను అప్పుడప్పుడు నిర్వహించేది.

**కల్తీ విత్తనాల్ని అరికడుతూ..** :పత్తి రకాలలో లాభదాయకమైన సంకరజాతులను ఉత్పత్తి చేసి పత్తి రైతులకు వారు చేసిన సేవ ప్రస్తుతం ఫలితాల రూపంలో కనిపిస్తుంది. కాగా ఈ ఫలితాలను కాలరాసే ప్రయత్నంగా కొన్ని నకిలీ విత్తనాల పరిశ్రమలు బయలుదేరి రైతుల్ని నిలువునా ముంచే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టాయి. ఈ క్రమంలో విత్తన జన్య స్వచ్ఛతను గుర్తించడంలో అగ్రగామిగా ఉన్న రంగారెడ్డిని ఈ పరిశ్రమల పేరిట కొందరు అక్రమార్కులు ఆశ్రయించారు. నకిలీ విత్తనాలను శుద్ధి విత్తనాలుగా ప్రచారం చేస్తూ రంగారెడ్డి సంతకాన్ని ఆశించారు. . లక్షల లంచం ఎరజూపారు . కానీ ఒక రైతుగా రైతు పక్షపాతిగా ఈ మోసాన్ని వ్యతిరేకించాడు రంగారెడ్డి. లక్షల రూపాయలని తిప్పి పంపించాడు. రోజు రోజుకు పెరుగుతున్న నకిలీ విత్తనాల విషయంలో రంగారెడ్డి తీవ్రంగా స్పందించాడు. ఎటువంటి లాభాపేక్ష ఆశించకుండా స్వచ్ఛందంగారైతుల కోసం తన విజ్ఞానాన్ని ధారపోయడం మొదలెట్టాడు. కుటుంబాన్ని కూడా కలుసుకోకుండా గ్రామాలు పర్యటించడం మొదలెట్టాడు. అవగాహనా పాఠాల నిమిత్తం రైతులకు శిక్షణా తరగతులు నిర్వహించాడు. ఇవన్నీ ఉద్యోగ ధర్మంలో భాగంగా కాదు, వ్యక్తిగతంగా కొనసాగించాడు. అక్రమంగా సంపాదించుకునే మార్గాలను నిస్వార్థంగా మూసివేసిన రంగారెడ్డి వ్యక్తిగత జీవితాన్ని గమనిస్తే..... తాను మరణించే వరకు తనకు ఉన్నది ఐదు చొక్కాలు మాత్రమే. ప్రభుత్వం కేటాయించిన అద్దె ఇల్లు మాత్రమే. దీన్ని బట్టి రంగారెడ్డి గారి నిజాయితీ నిరాడంబరతలు అర్థం చేసుకోవచ్చు.

**అవార్డులు** :ఉత్తమ శాస్త్రవేత్తగా ఎ.పి. వ్యవసాయ విశ్వవిద్యాలయం మాత్రమే కాకుండా, జాతీయ స్థాయిలో కూడా ఆయనకు అవార్డులు లభించాయి.

సెప్టెంబర్ 30, 2009 న సీడ్స్మెన్ అసోసియేషన్ హైదరాబాద్ - ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వారు తమ 14 వ వార్షిక సర్వసభ్య సమావేశంలో రంగారెడ్డి సేవలను గుర్తిస్తూ జీవిత కాల సాఫల్య పత్రాన్ని ప్రకటించారు

**ధర్మ గుణం** స్వతహాగా ధర్మ గుణం కూడా ఎక్కువగా ఉన్న రంగారెడ్డి, తన పర్యటనల్లో పేద రైతులను గుర్తించి తన శక్తిమేర ఆదరించేవాడు. తన వద్ద పనిచేసే కాంట్రాక్టు సిబ్బందిని పర్మనెంటు ఉద్యోగులుగా మార్చడంలోను తనదైన చొరవ చూపించాడు. వీరి వల్ల ఉద్యోగాలు పొందిన కుటుంబాలు ఇప్పటికీ వీరిని గుర్తుకు చేసుకుంటున్నాయి. రెడ్లు ప్రకటించే విరాళాలతో అఖిల భారత రెడ్ల సంఘం శ్రీశైలం వారు నిర్మించే భవన సముదాయాల్లో కూడా వీరి వితరణ ఉన్నది.

**కుటుంబం** రంగారెడ్డి వివాహం 1960లో రాజకుమారితో జరిగింది. ఈ దంపతులకు ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు, ఉన్నారు.

**కాలధర్మం** 1990 అక్టోబర్ 3 న తన 54 వ ఏట రంగారెడ్డి కాలధర్మం పొందారు . అప్పటికి వారు ఉద్యోగ నిర్వహణలో ఉన్నారు. నేల స్వభావాన్ని, పంటరకాలను పరిశీలిస్తూ పొలాల్లో తిరుగుతున్న సమయంలో కేవలం మేకు గుచ్చుకుని గాయం విషమించడం ద్వారా రంగారెడ్డిగారి ప్రాణాలకు ముప్పు వాటిల్లింది. లేదంటే మరిన్ని వంగడాలను సృష్టించి రైతు లోకానికి మరిన్ని సేవలు అందించేవారు. మొత్తానికి నిజాయితీకి మారుపేరుగా బతికి... ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని తనదైన సామాన్య జీవితం ద్వారా నిరూపించాడు.

**- తంగెళ్ళశ్రీదేవిరెడ్డి**

సూర్య
www.suryaa.com
26.10.2025
ఆదివారం అనుబంధం

# బుడత



## బాలల కథ

## పులి - మనిషి

అడవిలో ఒక చెట్టుకొమ్మ మీద పక్షి తన పిల్లలతో సరదాగా గడుపుతున్న సమయాన అటుగా వస్తున్న పులిని చూసి "అమ్మా పులి. ఆ పులి చెట్టుఎక్కడం నేను చూసాను." అంటూ భయంతో వణకసాగింది.

" ఆ పులి మనల్ని ఏమీ చేయదు . భయపడవద్దు" అంటూ పక్షుల తల్లి చెప్పింది.

చెట్టుమీద పక్షులను చూస్తూ " హాయ్" అంది పులి.

పక్షి పిల్లలు "హాయ్ పులి మామా, శుభోదయం." అంటూ రెక్కలు ఆడించాయి

ఇంకొక పక్షి పిల్ల "పులిమామా ఎక్కడకు వెళ్తున్నావు " అడిగింది

పులి నవ్వుతూ సమాధానం ఇచ్చినతరువాత వెళ్ళిపోయింది

మరి కొంత సమయం తరువాత ఒక మానవుడు రావడం చూసి తల్లి పక్షి బయపడింది .

" ఒకప్పుడు జంతువులు, మనుషులు అడవిని కాపాడేవి.జంతువులు ఇప్పటికీ అలాగే వుంది.కానీ మానవుడే ఈ మధ్య బాగా మారిపోయాడు.అడవికి వచ్చి వృక్షాలను నరికి అడవికి ద్రోహం చేస్తున్నాడు. ఆ మనిషి ఏ చెట్టును కొట్టడానికి వస్తాడో గమనిద్దాం.మనమున్న చెట్టును నరకడానికి వస్తే వెంటనే పారిపోవడానికి సిద్ధంగా వుండండి" పిల్లలతో అంది.

పక్షులున్న చెట్టును గొడ్డలితో కొట్టడానికి ఆ మనిషి సిద్ధం కావడం చూసి అక్కడున్న పక్షులన్నీ ఒక్క సారిగా మరో చెట్టు దగ్గరకు తుర్రుమంటూ వెళ్ళింది.

**( అయిపోయింది )**

**ఓట్ర ప్రకాష్ రావు, 09787446026**













సూర్య
www.suryaa.com
26.10.2025

# స్ట్రెస్ ఎవరి బంధువు?

## మనసును అలసట నుంచి మేల్కొలిపే సిగ్నల్



స్ట్రెస్ అనేది మన జీవితానికి శత్రువు కాదు. అది మనతోనే ఉండే ఒక "బంధువు" ...ఎప్పుడూ మన పక్కన, మన పనిలో, మన మనసులో. కొన్నిసార్లు అది మనకు "ఆగి ఆలోచించు" అని హెచ్చరిస్తుంది. కానీమనం దాన్ని శత్రువుగా చూసి దూరం పెట్టేస్తాం. నిజానికి Stress is not your enemy its your internal alarm system.
ఒత్తిడి కాదు, ఆలోచన విధానం సమస్య!"
ఒత్తిడి మన జీవితంలో భాగమే. కానీ సమస్య ఒత్తిడిలో కాదు, దాన్ని ఎలా చూసుకుంటామనేది ముఖ్యం.
చిన్న జోక్ ఒకటి Stress̕గ్గించమని డాక్టర్ అన్నాడు. అప్పుడు నేను ఇంట్లో Wi-Fi ఆపేశా కానీ ఇప్పుడు ఇంట్లో అందరూ నాపై stress% లో ఉన్నారు!"
"టీ తాగితే టెన్షన్ పోతుంది అంటారు. కానీ ఆ టీకి బిల్లు కట్టమంటే టెన్షన్ మళ్లీ మొదలు!" Stress మన జీవితంలో ఇంత సహజంగా మిళితమై ఉంది.
ఫ్రిజ్ పాడైపోయే టప్పుడు బీప్ బీప్ చేస్తుంది కదా? దాన్ని ఇగ్నోర్ చేస్తే ఫ్రిజ్ పూర్తిగా పాడవుతుంది. అలాగే మన మెదడులో కూడా Stress alarm మోగుతుంది. అది చెబుతుంది, "ఇప్పుడు బ్రేక్ తీసుకో" "ఇది ఎక్కువైందే, కాస్త నిదానించు"మనలో చాలామంది ఆ అలారంను Ignore" చేస్తారు. దాం తో మనసు అనారోగ్య స్థితిలోకి వెళు ్తం ది. దీర్ఘకాలిక అలస ట, చిరాకు, నిద్రలేమి మొదలైనవీ వస్తాయి. Stress అనేది మన మెదడు (Brain) యొక్క 'Fight or Flight రెస్పాన్స్. ఏదైనా ప్రమాదం లేదా ఒత్తిడి ఎదురైనప్పుడు.. Amygdala అనే భాగం ప్రమాదాన్ని గుర్తిస్తుంది. తర్వాత Hypothalamus అనే భాగం "అలర్ట్ సిస్టమ్"ని ఆన్ చేస్తుంది. దీని వలన Cortisol & Adrenaline విడుదల అవుతాయి. హృదయ స్పందన పెరుగు తుంది, శ్వాస వేగంగా మారు తుంది, muscles alert అవుతాయి. ఇది తాత్కాలికంగా మంచిదే..
ఉదాహరణకు పరీక్షకు ముందు వచ్చే కొంచెం స్ట్రెస్ మనం ఫోకస్గా ఉండడానికి ఉపయోగపడుతుంది. దానిని Eustress (Positive Stress) అంటారు.కానీ అదే స్ట్రెస్ ఎక్కువైతే ఎల్లప్పుడూ టెన్షన్, ఆందోళన, అసహనం, చిరాకు వంటి భావాలు పెరిగి Distress (Negative Stress ) గా మారుతుంది.
అప్పుడు body cortisol ఎక్కువై
* Blood pressure పెరుగుతుంది
* Heart rate అసహజమవుతుంది
* Concentration తగ్గుతుంది
ఇది Burnoutస్థితికి దారితీస్తుంది.

**జీవితం నుండి:**
టీచర్ సుధా ప్రతీ రోజు స్కూల్లో పాఠాలు చెప్పి ఇంటికొచ్చాక కూడా పని, పనులే. ఒకరోజు ఆమెకు తలనొప్పి, నిద్రలేమి మొదలయ్యాయి. డాక్టర్ ఆమెకు ఏమి లేదు అని అన్నారు. నా దగ్గరకు వచ్చి నప్పుడు "Stress related migraine అని గుర్తించి.. పనులు షేర్ చేయమని..
ప్రతి రోజు 10 నిమిషాల Deep Breathing, Evening Walk చెయ్యమని చెప్పాను. కొన్ని వారాల్లోనే ఆమె ముఖంలో మళ్లీ శాంతి కనిపించింది. అంటే, Stressని పారద్రోలడం కాదు.. స్మార్ట్గా మేనేజ్ చేయడం నేర్చుకోవాలి.
ఒక రేస్లో ఒక వ్యక్తి ఫస్ట్ రావాలని చాలా కష్టపడ్డాడు. అతను చివరి వరకు పరుగెత్తాడు, కానీ ఫినిష్ లైన్ దగ్గర పడిపోయాడు. కారణం? పరుగెత్తడమే ఫోకస్ చేసాడు, కానీ ఊపిరి పీల్చుకోవడం మర్చిపోయాడు. స్ట్రెస్ కూడా అలాగే.. మనం ఫలితాల కోసం పరుగెత్తు తాం, కానీ మధ్యలో "మనసు ఊపిరి పీల్చుకోవడం" మర్చిపోతాం. దాంతో మనసే ఫోకస్ చేయలేని స్థితిలో పడిపోతుంది. మీరు స్ట్రెస్ను జయించలేరు, దానితో స్నేహం చేయాలి.

**టిప్స్ (Stress Management):**
1. పనులకి ప్రాధాన్యత కేటాయించండి Must do, Should do, Can do అని వర్గీకరించండి.
2. చిన్న చిన్న బ్రేక్స్ తీసుకోండి 45 నిమిషాల పని తర్వాత 5 నిమిషాల విరామం తీసుకోండి.
3. అన్నీ మన చేతుల్లో ఉండవు అని అంగీకరించండి. Control చేయలేనివి వదిలేయడం కూడా మానసిక శక్తి.
4. Deep Breathing Practice చేయండి "3 in - 3 hold - 3 outpattern, మూడు సార్లు చేయండి.
5. Social Support పొందండి స్నేహితుడు, కుటుంబ సభ్యుడు లేదా కౌన్సెలర్తో మాట్లాడండి.

**యాక్టివిటీ:**
ఇప్పుడే మూడు సార్లు గాఢంగా ఊపిరి పీల్చి విడదీయండి. ఆ సమయంలో మీ మనసు మీదున్న భారాన్ని వదిలేస్తున్నట్లు ఊహించండి. Stress is not what happens to us; it%µ%s how we respond to it స్ట్రెస్ అనేది బయట జరుగుతున్నది కాదు, దానికి మనం ఎలా స్పందిస్తున్నా మన్నది ముఖ్యం. స్ట్రెస్ అనేది జీవితంలో ఉన్నదే. కానీ మన స్పందనే దానిని బంధువుగా చేస్తుందా, శత్రువుగా చేస్తుందా అన్నది నిర్ణయిస్తుంది.
"స్ట్రెస్ని జయించే మార్గం దాన్ని అంగీకరించడం, అర్థం చేసుకోవడం చేస్తే మనసు మళ్లీ సర్దుకుంటుంది"



. డా హిప్నో పద్మ కమలాకర్
సైకాలజిస్ట్ & హిప్నో థెరపిస్ట్
హైదరాబాద్ - 93900

# యువతను అవగాహన వైపు తీసుకెళ్దాం

## రాబోయే తరం లో రొమ్ము క్యాన్సర్ అవగాహన



ఒక యువ కుటుంబ సభ్యుడు తొలిసారిగా రొమ్ము ఆరోగ్యంపై తెలుసుకున్నప్పుడు, ఆ పాఠం కేవలం ఒక వ్యక్తికే కాకుండా మొత్తం కుటుంబ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. భారతదేశంలో యువ మహిళల్లో రొమ్ము క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి, అయినప్పటికీ చాలా మంది యువతకు ప్రమాదాలు మరియు ప్రారంభ లక్షణాలపై అవగాహన తక్కువగా ఉంది. ఈ అవగాహన లో లోపం వల్ల నిర్ధారణ ఆలస్యం అవుతుంది, చికిత్స కష్టతరం అవుతుంది. కాబట్టి యువతలో సరైన, హృదయ పూర్వక విద్యను ప్రోత్సహించడం అంటే తదుపరి తరానికి రక్షణ, అవగాహన, మరియు పరస్పర సహకారం పట్ల శక్తిని ఇవ్వడం. అవగాహన కలిగిన యువత సమాజంలో మార్పుకు కారకులుగా మారతారు, రొమ్ము క్యాన్సర్ చుట్టూ ఉన్న అపోహలను తొలగిస్తారు ం ఇది భారతదేశంలో ఈ వ్యాధి భారాన్ని తగ్గించడానికి కీలకం.

**యువ మహిళల్లో పెరుగుతున్న రొమ్ము క్యాన్సర్ భారము**
భారత వైద్య పరిశోధన మండలి మరియు నేషనల్ క్యాన్సర్ రిజిస్ట్రీ ప్రోగ్రామ్ (%చీజఞా%) గణాంకాల ప్రకారం, 45 ఏ ళ్ల లోపు మహిళల్లో రొమ్ము క్యాన్సర్ రేటు పెరుగుతోంది. ఈ వయస్సు గల మహిళల్లో తీవ్రమైన రకాల క్యాన్సర్ కేసులు ఎక్కువ గా ఆలస్యంగా గుర్తిం చబ డుతున్నా యి. ప్రారంభ దశలో అవగాహన కలిగించడం ద్వారా యువత రొమ్ము క్యాన్సర్ ప్రమాదాలు, లక్షణాలను గుర్తించి, తగిన సమయానికి వైద్యులను సంప్రదించగలరు. ఆరోగ్య మరియు ుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ (MoHFW) సామాజిక మాధ్యమ ప్రచారాలు, పాఠశాల శిక్షణా కార్యక్రమాలు మరియు సహచర విద్యా కార్యక్రమాల ద్వారా యువతను లక్ష్యంగా తీసుకొని చేస్తున్న ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. యువ వక్తలు మరియు సమాజ నాయకులు తమ వయస్సులలో విశ్వసనీయంగా అవగాహన పంచుతున్నారు.

**యువతలో అవగాహన మరియు భాగస్వామ్యంలో ఉన్న అడ్డంకులు** : మంచి పురోగతి ఉన్నప్పటికీ, ఇంకా చాలా లోపాలున్నాయి. 15–25 ఏళ్ల వయస్సు గల యువతలో రొమ్ము క్యాన్సర్ లక్షణాలు, ప్రమాద కారకాలపై అవగాహన తక్కువగా ఉంది. సోషల్ మీడియాలోని తప్పు సమాచా రం గందరగోళాన్ని పెంచుతుంది, సాంస్కృతిక అడ్డంకులు తెరచిన చర్చలను నిరుత్సాహపరుస్తాయి. పాఠశాల పాఠ్యాంశాల్లో అవగాహన అంశాల లేమి మరియు గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాల కొరత వల్ల యువత పాల్గొనడం తగ్గింది. ఈ పరిస్థితుల్లో సహచర విద్య (peer education) చాలా ప్రభావవంతమైనదిగా నిరూపితమైంది.

**యువతను సమర్థవంతంగా కలిపే వ్యూహాలు** : యువ తను ఆకట్టుకునే పద్ధతులు అవగాహన పెంపుకు ప్రధానమైనవి. పాఠశాల స్థాయి శిక్షణా కార్యక్రమాలు, హెల్త్ క్లబ్బు, మరియు సృజనాత్మక శిక్షణ విధానాలు సానుకూల ఫలితాలను చూపుతున్నాయి. చ%ఙాఅఅనొశీశీవతీ% వంటి సామాజిక మాధ్యమ ప్రచారాలు యువతలో ట్రెండ్గా మారి విస్తృత ప్రచారం పొందుతున్నాయి. యువ అంబాసడర్లు, ఇన్ఫ్లుయెన్సర్లు, నాటకాలు, క్విజ్లు, మరియు ఆర్ట్ పోటీల వంటి సృజనాత్మక పద్ధతులు పాల్గొనడాన్ని మరింత పెంచుతున్నాయి.

**విద్యను యువత వేదికల్లో భాగం చేయడం** : పాఠశాలలు, కళాశాలల ఆరోగ్య క్లబ్లలో రొమ్ము క్యాన్సర్ అవగాహనను భాగం చేయడం దీర్ఘకాలిక ఫలితాలను ఇస్తుంది. సమాజ కార్యక్రమాలు ం మరాథాన్లు, ఫ్లాష్మాబ్లు ం అవగాహనను సమూహ స్థాయిలో విస్తరింపజేస్తాయి. మొబైల్ యాప్లు, వర్చువల్ రియాలిటీ శిక్షణ వంటి సాంకేతిక పద్ధతులు విద్యను ఆకర్షణీయంగా, అందుబాటులో ఉంచుతున్నాయి. పాఠశాలలు, కుటుంబాలు, మరియు ఆరోగ్య సంస్థల సమన్వయం ద్వారా విభిన్న యువ సమూహాలను చేరుకోవడం సాధ్యమవుతుంది.

**భవిష్యత్తు వైపు దారి** : MoHFW మరియు ICMR మార్గదర్శకాల ఆధారంగా యువత చిన్నచిన్న దశల్లో అవగాహన ప్రచారాలను నడపగలరు. తల్లిదం డ్రు లు మరియు ఉపాధ్యాయుల ప్రోత్సాహం వీటిని మరింత బలపరుస్తుంది. గేమిఫైడ్ యాప్లు, కృత్రిమ మేధస్సు (%ూ×%) ఆధారిత చాట్బాట్లు వంటి కొత్త సాంకేతికతలు వ్యక్తిగతీకరించిన విద్యను అందించగలవు. పాఠశాలల్లో ఈ కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా దేశవ్యాప్తంగా రొమ్ము క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్, మరియు ముందస్తు నిర్ధారణ పెరుగుతుంది.

**ప్రకాశవంతమైన రేపటికి – ప్రేమతో మార్గదర్శనం చేయండి** : యువత ఆరోగ్య ప్రచారాల్లో కేవలం ప్రేక్షకులు కాదు ం వారు ఆశ, మార్పు, మరియు ధైర్యానికి ప్రతీకలు. వారు ముందుకు వచ్చి అవగాహన పెంచినప్పుడు, సంప్రదాయ ప్రచారాలు చేరుకోలేని ప్రదేశాలను చేరుకుంటారు.
ప్రతి తల్లిదండ్రికి – మీ పిల్లలను లేదా కుటుంబంలోని యువతను పాల్గొనమని ప్రోత్సహించండి. పాఠశాలలు, కళాశాలలు, స్థానిక స్వచ్ఛంద సంస్థలను కలపండి. ఎందుకంటే రొమ్ము క్యాన్సర్పై పోరాటం వైద్యపరమైనదే కాదు, సామాజిక బాధ్యత కూడా.
ఇంట్లోనే ప్రారంభించండి ం యువతకు రొమ్ము ఆరోగ్యంపై అవగాహన కల్పించండి. వారు మాట్లాడే శక్తిని ఇవ్వండి. ఎందుకంటే వారి స్వరమే ఎవరినో కాపాడగల జీవనరేఖ కావచ్చు.



డా. ఎ. సత్య శ్రీనివాస్, కన్సల్టెంట్
- మెడికల్ ఆంకాలజిస్ట్,
హెచ్సిజి క్యాన్సర్ సెంటర్ - విజయవాడ

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
26.10.2025
ఆదివారం అనుబంధం

# భారతదేశ ఇంజనీర్లకు కొత్త పిలుపు

దశాబ్దాలుగా, ప్రపంచ సాంకేతిక పరిశ్రమకు వెన్నెముకగా భారతీయ ఇంజనీర్ను ప్రపం చం గుర్తించింది. మేము అమలులో నిష్ణా తులం, స్కేల్ యొక్క మాంత్రికులం, ప్రపంచ డిజిటల్ మౌలిక సదు-పాయాలకు శక్తినిచ్చే నమ్మకమైన శక్తి. మేము ప్రపంచ బ్యాక్ ఆఫీస్ను నిర్మించాము మరియు దాని గురించి మనం ఎంతో గర్వపడాలి. కానీ మన కాళ్ళ కింద నేల మారుతోంది. లక్ష్యాలను అర్థం చేసుకోగల, ప్రణాళికలను రూపొందించగల మరియు సంక్లిష్టమైన పనులను అమలు చేయగల స్వయంప్రతిపత్తి వ్యవస్థలైన ఏజెంట్ ఏ ఐ యొక్క పెరుగుదల, అమలు చర్యనే వేగంగా సరుకుగా మారుస్తోంది. "ఎలా" అనేది ఆటోమేట్ చేయబడుతోంది.

**ఇది బెదిరింపు కాదుబీ ఇది ఒక ప్రమోషన్.**

ప్రపంచానికి ఇకపై భారతదేశ ఇంజనీర్లు కోడ్ రాయాల్సిన అవసరం లేదు. ఏ కోడ్ రాయాలో నిర్ణయించుకోవాల్సిన అవసరం వారికి ఉంది . తెలివితేటలను సమన్వయం చేయడం, గతంలో లేని సమస్యలను పరిష్కరించడం మరియు ఏ అల్గోరిథం కూడా పునరావృతం చేయలేని మానవ తీర్పును అందించడం వారికి అవసరం. ప్రపంచ బ్యాక్ ఆఫీస్ నుండి దాని మెదడు ట్రస్టా పరిణామం చెందడమే మన పిలుపు.

భారతదేశం లాంటి పరిమాణం, సంక్లిష్టత మరియు ఆశయం కలిగిన దేశానికి, దీని చిక్కులు దిగ్భ్రాంతికరమైనవి. ఇది సామర్థ్యాన్ని ప్రజాస్వామ్యం చేయడం మరియు గతంలో ఊహించలేని స్థాయిలో సంక్లిష్ట ఫలితాలను స్వయం ప్రతిపత్తితో అమలు చేయడం గురించి.

"మేక్ ఇన్ ఇండియా" దార్శనికత సామర్థ్యాన్ని పెంపొందించడంపై దృష్టి పెట్టింది. ఏజెంట్ ఏఐ ఆ సామర్థ్యాన్ని తెలివితేటలు మరియు స్వయం ప్రతిపత్తితో నింపుతుంది.

●పాత నమూనా: లీనియర్ సరఫరా గొలుసులు, మాన్యువల్ నాణ్యత నియంత్రణ మరియు రియాక్టివ్ నిర్వహణ, ఇవన్నీ భారతదేశ లాజిస్టికల్ సంక్లిష్టతలు మరియు మౌలిక సదుపాయాల అంతరాలతో పోరాడుతున్నాయి.

● ఏజెంటిక్ పారాడిగ్మ్: ఫ్యాక్టరీ ఫ్లోర్ను పర్యవేక్షించే ఏఐ ఏజెంట్ను ఊహించు కోండి. దీని లక్ష్యం: "99.5% ఉత్పత్తి సమయ వ్యవధిని నిర్వహించడం మరి యు వ్యర్థాలను 20% తగ్గించడం." ఇది సెన్సార్ డేటా ఆధారంగా ప్రిడిక్టివ్ నిర్వహణను స్వయంప్రతిపత్తితో షెడ్యూల్ చేస్తుంది, రియల్-టైమ్లో యం త్రాలను తిరిగి క్రమాంకనం చేస్తుంది మరియు దేశవ్యాప్తంగా లాజిస్టిక్స్ ఏజెం ట్లతో సమన్వయం చేస్తూ ప్రత్యక్ష ట్రాఫిక్ మరియు వాతావరణ డేటా ఆధారంగా ముడి పదార్థాల రవాణాను డైనమిక్గా తిరిగి రూట్ చేస్తుంది. ఇది భారతీయ మార్కెట్ యొక్క అనూహ్యతను నావిగేట్ చేయగల స్థితిస్థాపకమైన, స్వీయ-స్వస్థత సరఫరా గొలుసులను సృష్టిస్తుంది, ఇది మా తయారీని నిజంగా ప్రపంచ స్థాయికి తీసుకువెళుతుంది.

ఆర్థిక సేవలలో, జన్ ధన్-ఆధార్-మొబైల్ (JAM) త్రిమూర్తులు ద్వారా భారతదేశం ఆర్థిక చేరికలో అద్భుతమైన పురోగతిని సాధించింది. వ్యక్తిగతీ కరించిన ఆర్థిక సేవ యొక్క స్థాయిని అందించడానికి ఏజెంట్ ఏ ఐ ఈ పునాది పై నిర్మించబడుతుంది.

●ది ఓల్డ్ పారాడిగ్మ్: జనాభాలో కొంత భాగానికి ప్రామాణిక రుణ ఉత్పత్తులు, ఒకే పరిమాణానికి సరిపోయే బీమా మరియు భౌతిక శాఖ ఆధారిత సలహా.

● ఏజెంటిక్ పారాడిగ్మ్: గ్రామీణ మహారాష్ట్రలోని ఒక చిన్న రైతుకు ఏ ఐ ఆర్థిక ఏజెంట్ను నియమిస్తారు. దీని లక్ష్యం: "రైతు ఆర్థిక స్థిరత్వాన్ని పెంచడం." ఇది నేల ఆరోగ్య డేటా, రుతుపవనాల అంచనాలు మరియు స్థానిక మార్కెట్ ధరలను విశ్లేషించి సరైన పంటను సిఫార్సు చేస్తుంది. తరువాత ఇది స్వయం ప్రతిపత్తితో రూపొందించిన సూక్ష్మ రుణానికి వర్తిస్తుంది, పంట బీమాను పొందు తుంది మరియు ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ONDC)లో కొనుగోలు దారులతో కూడా చర్చలు జరుపుతుంది. ఇది కేవలం చేరిక కాదుబీ ఇది వ్యక్తిగత స్థాయిలో సాధికారత, వందల మిలియన్లతో గుణించబడుతుంది.

ఆరోగ్య సంరక్షణలో, భారతదేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రాప్యత మరియు నైపుణ్యం. ఏజెంట్ ఏ ఐ మన ఆరోగ్య సంరక్షణ నిపుణులకు శక్తి గుణకారిగా పనిచేస్తుంది.

● పాత ఉదాహరణ: నిపుణులైన వైద్యుల కొరతతో, ఆశా మరియు అంగన్వాడీ కార్యకర్తలు కీలకమైన కానీ పరిమితమైన మొదటి సంప్రదింపు కేంద్రంగా పనిచేస్తున్నారు.

●ది ఏజెంట్ పారాడిగ్మ్: ఒక ASHA వర్కర్ డయాగ్నస్టిక్ ఏఐ ఏజెంట్ను అమలు చేసే టాబ్లెట్తో అమర్చబడి ఉంటాడు. ఏజెంట్ స్థానిక మాండలికంలో రోగి యొక్క లక్షణాలను వింటాడు, ప్రాథమిక రోగనిర్ధారణ పరీక్షలను సూచి స్తాడు మరియు ఫలితాలను విశ్లేషిస్తాడు. ఇది అధిక-ప్రమాదకర గుండె అసాధారణతను గుర్తిస్తే, ఇది స్వయంప్రతిపత్తితో మెట్రో నగరంలోని కార్డియాల జిస్ట్తో టెలి -కన్సల్ట్ను షెడ్యూల్ చేయగలదు, అవసరమైన రవాణాను బుక్ చేసుకోగలదు మరియు రోగి చరిత్రను సంగ్రహంగా వైద్యుడికి వివరించగలదు. ఇది వైద్య నైపుణ్యాన్ని ప్రజాస్వామ్యం చేస్తుంది, దానిని చివరి మైలుకు తీసుకువస్తుంది.

ఈ పరివర్తన అనివార్యం కాదుబీ దానిని పెంపొందించుకోవాలి. బట్టీ పట్టడం నుండి వ్యూహాత్మక ఆలోచన, సృజనాత్మక సమస్య-నిర్మాణం, నైతిక తీర్పు మరియు ఉన్నత స్థాయి దిశానిర్దేశం అందించే సామర్థ్యం వంటి ప్రత్యేకమైన మానవ నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై దృష్టి మారాలి. రేపటి ఇంజనీర్ కేవలం కోడర్ కాదు, తెలివైన ఏజెంట్ల ఆర్కెస్ట్రాటర్ అవుతాడు.

**భారతదేశం ముందుకు సాగడానికి మూడు వైపుల విధానం అవసరం**

**1.ఇండియా స్టాక్ పై నిర్మాణం:** ఈ ఏజెంట్లు పనిచేయగల పునాది పట్టాలుగా మన ప్రపంచ స్థాయి డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (యు పి ఐ, ఓ ఎన్ డి సి, ఆధార్) ను ఉపయోగించుకోవడం.

**2.జాతీయ నైపుణ్యాభివృద్ధి మిషన్:** సాంకేతికతను నిర్వహించడానికి మాత్రమే కాకుండా, నిర్దేశించడానికి అవసరమైన వ్యూహాత్మక మరియు నైతిక నైపుణ్యాలను పెంపొందించడానికి విద్య మరియు వృత్తి శిక్షణను తిరిగి ఊహించడం.

**3.పాలన మరియు నమ్మకం:** ఈ శక్తివంతమైన వ్యవస్థలు అభివృద్ధి చేయబడి, బాధ్యతాయుతంగా అమలు చేయబడతాయని నిర్ధారించుకోవడానికి నైతిక చట్రాలు మరియు నియంత్రణ శాండ్బాక్స్లను ముందుగానే ఏర్పాటు చేయడం.

ఏజెంటిక్ ఏ ఐ యొక్క పెరుగుదల భారతదేశానికి ఒక ముఖ్యమైన క్షణం. ఇది కేవలం పెద్దదిగా కాకుండా, తెలివిగా, మరింత సమానంగా మరియు మరింత సమర్థవంతంగా ఉండే ఆర్థిక వ్యవస్థను నిర్మించడానికి ఒక అవకాశం. మేము తదుపరి సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడం లేదుబీ అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలోని మిగిలిన దేశాలకు ఒక బ్లూప్రింట్ను రూపొందించడానికి, అపూర్వమైన స్థాయిలో మా ప్రత్యేక సవాళ్లను పరిష్కరించడానికి మేము దానిని ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్నాము. ముందంజ ప్రారంభమైంది.

మన తరం ఇంజనీర్లకు పిలుపు ఏమిటంటే, స్వీయ-అవగాహన, తెలివైన మరియు సమానత్వ భారతదేశాన్ని నిర్మించడం, మన స్వంత సవాళ్లను మాత్రమే కాకుండా ప్రపంచ సవాళ్లను పరిష్కరించే స్వయంప్రతిపత్తి వ్యవస్థలను నిర్మించడం. ఇది జాతి నిర్మాణానికి మా కొత్త బ్లూప్రింట్.



**అరుంధతి భట్టాచార్య**
**ప్రెసిడెంట్ & సి ఈ ఓ,**
**సేల్స్ ఫోర్స్ సౌత్ ఆసియా**

# ప్రారంభ రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ తర్వాత జీవితం ముందుకు సాగే ప్రయాణాన్ని బాధ్యతగా తీసుకోవడం

అక్టోబర్ అనేది రొమ్ము క్యాన్సర్ అవగాహన నెల. ఇది ముందస్తుగా గుర్తించడానికి మాత్రమే కాకుండా, తరు వాత ఏమి జరుగనుందో అర్థం చేసుకోవడానికి అంకితం చేయబడిన సమయం. చాలా మంది మహిళలకు, "మీకు రొమ్ము క్యాన్సర్ ఉంది" అనే జీవితాన్ని మార్చే మాటలు విన్న తర్వాత ఈ ప్రయాణం నిజంగా ప్రారంభమవుతుంది. 42 ఏళ్ల ఇద్దరు పిల్లల తల్లి అయిన కమలకు తొలి దశలోనే రొమ్ము క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయినప్పు డు, ఆమె ప్రపంచం తలకిందులైంది. తొలి షాక్ తర్వాత ప్రశ్నల వరద వచ్చింది నా కుటుంబానికి : దీని అర్థం ఏమిటి? ఇది ఎంత తీవ్రమైనది? తరువాత ఏమి జరుగుతుంది?. ఆమె సంరక్షణ బృందం స్కాన్లు, శస్త్ర చికిత్స, చికిత్స ఎంపికల చిక్కుముడి విప్పడం ద్వారా ఆమెను మార్గనిర్దేశం చేసింది. రొమ్ము లేదా సమీపంలోని శోషరస కణుపులకు (దశలు 0%-%3) పరిమితం అయినప్పుడు ప్రారంభ రొమ్ము క్యాన్సర్ చికి త్స చాలా చేయగలదని ఆమెకు అర్థం చేసుకోవడానికి సహాయపడింది. అంతే ముఖ్యంగా, వారు ఆమె వ్యాధి పై మాత్రమే కాకుండా, ఆమె మొత్తం శ్రేయస్సుపై దృష్టి పెట్టడానికి సహాయపడ్డారు.

రోగ నిర్ధారణ తర్వాత అత్యంత ముఖ్యమైన విషయం గురించి హైదరాబాద్లోని ఒమేగా హాస్పిటల్స్కు చెంది న కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కృపా బజాజ్ వివరిస్తూ, "ప్రారంభ రొమ్ము క్యాన్సర్ చికిత్స ఎంత ముఖ్యమో, బాగా జీవించడం కూడా అంతే ముఖ్యం. ముందస్తుగా గుర్తించడం, చికిత్సలలో పురోగతి మను గడ రేటును గణనీయంగా మెరుగు పరిచినప్పటికీ, కొన్ని సార్లు క్యాన్సర్ తత్వాన్ని బట్టి 50% వరకు పున రావృతమయ్యే ప్రమాదం ఇప్పటికీ ఉంది. శస్త్రచికిత్స తర్వాత మొదటి అడుగు వ్యక్తిగత పునరావృత ప్రమా దాన్ని అర్థం చేసుకోవడం. దాని ఆధారంగా చికిత్స ప్రణాళికను నిర్ణయించవచ్చు. సరైన చికిత్సా ప్రణాళిక పునరావృత ప్రమాదాన్ని తగ్గించడమే కాకుండా దుష్ప్రభావాలను తగ్గించడంలో కూడా సహాయ పడుతుం ది. భావోద్వేగ ఆరోగ్యానికి మద్దతు పొందడం కూడా అంతే ముఖ్యం. చికిత్సలో పురోగతి అనేది మనుగడకు మించి, జీవన నాణ్యతను కాపాడుకోవడం, అలసటను తగ్గించడం, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, కోలుకునే ఫలితాలను మెరుగు పరచడంపై దృష్టి పెట్టడానికి మాకు వీలు కల్పించింది. ప్రతి స్త్రీ కూడా క్యాన్సర్ రహి తంగా ఉండటమే కాకుండా, తన భవిష్యత్తు గురించి బలంగా, అవగాహనతో, నమ్మకంగా ఉండటానికి అర్హురాలు" అని అన్నారు.

ప్రారంభ దశలోనే రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ అయిన తర్వాత కమల వంటి మహిళలు తమ ప్రయాణాన్ని ఎలా నడిపించవచ్చో ఇక్కడ చూడవచ్చు.

**1. మీ రోగ నిర్ధారణను అర్థం చేసుకోండి :**ప్రతి రోగ నిర్ధారణ భిన్నంగా ఉంటుంది. మీ కణితి రకం, దశ, హార్మోన్ లేదా %ఎజు=%2 స్థితిని అర్థం చేసుకోవడం చికిత్సను వ్యక్తిగతీకరించడానికి మీకు, మీ వైద్యుడికి సహాయపడుతుంది. ప్రశ్నలు అడగండి, ముఖ్యమైన అంశాలు నోట్ చేసుకోండి. ప్రియమైన వ్యక్తిని సంప్రదింపులకు తీసుకురండి. స్పష్టత ఆత్మవిశ్వాసానికి కీలకం.

**2. మీ చికిత్స ప్రణాళికను వ్యక్తిగతీకరించండి :** ప్రారంభ దశ రొమ్ము క్యాన్సర్ చికిత్సలో శస్త్రచికిత్స, కీమోథెరపీ, రేడియేషన్, హార్మోన్ల చికిత్స లేదా లక్ష్య చికిత్సలు ఉంటాయి. నేడు అందుబాటులో ఉన్న అధునాతన చికిత్సా ఎంపికల పూర్తి శ్రేణిని చర్చించండి. ఎందుకంటే వాటిలో చాలా వరకు పునరావృత ప్రమాదాన్ని తగ్గించడానికి, విరేచనాలు, అలసట, నొప్పి మొదలైన సాధారణ దుష్ప్రభావాలను తగ్గించడానికి, శరీరంపై సున్నితంగా ఉండటానికి రూపొందించబడ్డా యి. సరైన ప్రణాళిక వైద్య ఫలితాలను మీ జీవన నాణ్యత, శక్తి స్థాయిలు, భావోద్వేగ శ్రేయ-స్సుతో సమతుల్యం చేస్తుంది.

**3. భావోద్వేగ ప్రయాణాన్ని గుర్తించండి :** రోగ నిర్ధారణ అనేది వారాల తరబడి ఆందోళన, భయం లేదా తిరస్కరణను తీసుకురావచ్చు. భావోద్వేగ మద్దతు ఐచ్ఛికం కాదు - ఇది వైద్యంలో భాగం. మీ భయాల గురించి మీ వైద్యుడు లేదా కౌన్సెలర్తో బహి రంగంగా మాట్లాడటం వల్ల ఎంతో మార్పు వస్తుంది. చాలా మంది మహిళలు రొమ్ము క్యాన్సర్ సపోర్ట్ గ్రూపు లతో కనెక్ట్ అవ్వడం ద్వారా భరోసా పొందుతారు, ఇక్కడ భాగస్వామ్య అనుభవాలు వారు తక్కువ ఒంటరిగా ఉన్నట్లు భావించడానికి సహాయపడతాయి. సరళమైన మైండ్ఫుల్నెస్ పద్ధతులు, జర్నలింగ్ లేదా రిలాక్సేషన్ టెక్నిక్లు కూడా భావోద్వేగాలను ప్రాసెస్ చేయడానికి, నియంత్రణ భావాన్ని పునరుద్ధరించడానికి సహాయపడతాయి.

**4. ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లను ముందుగానే అలవరచుకోండి :** చికిత్స సమయంలో కూడా, చిన్న చిన్న జీవనశైలి మార్పులు బలం, స్థితిస్థాపకతను మె-రుగుపరుస్తాయి. నడక లేదా యోగా వంటి సున్నిత వ్యాయామాల ద్వారా చు-రుకుగా ఉండటం శక్తిని పెంచుతుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. సంపూర్ణ ఆహారాలు,



పండ్లు, కూరగాయలు, లీన్ ప్రోటీన్లతో కూడిన సమతుల్య ఆహారం తీసుకో వడం కోలుకోవడానికి, దీర్ఘకాలిక ఆరోగ్యానికి తోడ్పడుతుంది. శరీరం నయం కావడానికి తగినంత విశ్రాంతి, ఆహ్లాదం కూడా ముఖ్యమైనవి. ఈ అలవాట్లు చికిత్స సమయంలో సహాయపడటమే కాకుండా పునరావృత ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా పాత్ర పోషిస్తాయి.

**5. మీ సంరక్షణ బృందంతో కనెక్ట్ అయి ఉండండి :** మీ సంరక్షణ బృందం చికిత్స దశకు మాత్రమే పరిమితం కాదుబీ వారు మీ జీవిత ప్రయాణం అంతటా మీ భాగస్వాములు. తదుపరి చర్యలను తీసుకోండి, దుష్ప్రభావాల నిర్వహణ గురించి అడగండి. మీరు గమనిం చే ఏవైనా శారీరక లేదా భావోద్వేగ మార్పులను చర్చించండి. నిరంతర పర్యవేక్షణ, మనస్సు విప్పి మాట్లాడడం అనేది కోలుకోవడాన్ని సులభతరం చేస్తుంది, మరింత భరోసా ఇస్తుంది.

**6. బలం, ఆశతో భవిష్యత్ వైపు చూడండి :** ఒక రోగ నిర్ధారణ మీ జీవితాన్ని మారుస్తుంది, కానీ దానిని నిర్వచించాల్సిన అవసరం లేదు. ప్రారంభ దశ రొమ్ము క్యాన్సర్ తర్వాత ప్రయాణం మీ శరీరం, మీ విశ్వాసం, మీ సాధారణ స్థితిని పునర్నిర్మించడం గు రించి. సరైన వైద్య మార్గదర్శకత్వం, భావోద్వేగ మద్దతు, జీవనశైలి విధానంతో, రోగ నిర్ధారణ తర్వాత జీవితం సంపూర్ణం, ఆరోగ్యకరం, లోతైన అర్థవంతమైనదిగా ఉంటుంది.

ఈ రొమ్ము క్యాన్సర్ అవగాహన నెల, గుర్తుంచుకోండి: గుర్తింపుతోనే కథ ముగియదుబీ రోగ నిర్ధారణ తర్వాత మనం ఎలా నయం చేయాలో, జీవించాలో, వృద్ధి చెందాలో మనం ఎలా ఎంచుకుంటామో అనే దానితో అది ప్రారంభమవుతుంది.

సూర్య
www.suryaa.com
26.10.2025



# దేశ రాజధాని లో కృత్రిమ వర్షం

**కాలుష్య కాసారంగా మారిన దేశ రాజధాని దిల్లీలో అతి త్వరలోనే కృత్రిమ వర్షాన్ని కురిపిస్తారనే ప్రచారం జరుగ్నుతోంది. ఈ మేరకు తొలి సారిగా ఆర్టిఫిషియల్ రెయిన్ కోసం ట్రయల్ సక్సెస్ అయినట్లు దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా వెల్లడించారు. అక్టోబర్ 28, 29,30 తేదీల్లో కృత్రిమ వర్షం కురిపించేందుకు అనుకూలంగా ఉన్నట్లు వెల్లడించారు.**

**అన్నీ అనుకూలంగా జరిగితే దిల్లిలో తొలిసారిగా అక్టోబర్ 29న తొలిసారిగా కృత్రిమ వర్షం కురుస్తుందని ఆమె వెల్లడించారు. మరి ఇన్ని రోజులుగా కృత్రిమ వర్షానికి అడ్డంకిగా నిలుస్తున్న అంశాలు ఏమిటి? కృత్రిమ వర్షాన్ని ఎలా కురిపిస్తారు? ఎంత ఖర్చవుతుంది? దీని కురిపించే క్రమంలో ఏయే సవాళ్లు ఎదురవుతాయి? ఈ కథనంలో తెలుసుకుందాం.**

దేశ రాజధాని ఢిల్లీలో ఏమేర వాయు కాలుష్యం ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వర్షాకాలం, ఎండాకాలం కాస్త తక్కువగా ఉన్నా అక్టోబర్ చివరి వారం నుంచి నవంబర్ నెల మొత్తం ఢిల్లీ పరిస్థితి ఘోరంగా ఉంటుంది. ఇదే సమయంలో దీపావళి పండుగ రావడం, టపాసులు పేల్చడంతో పాటు పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాలో రైతులు పంటల వ్యర్థాలను తగలబెట్టడం వంటివి చేస్తుంటారు. ఇలా ఓవైపు పొగమంచు, మరోవైపు వాయు కాలుష్యంతో అక్కడి ప్రజలు శ్వాస తీసుకోవడానికి కూడా తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. ప్రతీ సంవత్సరం ఇదే పరిస్థితి నడుస్తుండగా.. వీటికి చెక్ పెట్టేందుకు సర్కారు ఓ సంచలన నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా గాలి నాణ్యతను పెంచడానికి దేశ రాజధానిలో కృత్రిమ వర్షం కురిపించేందుకు రంగం సిద్ధం చేసింది.

### తొలిసారి క్లౌడ్ సీడింగ్ అమలు

వాయు కాలుష్యాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడంలో భాగంగా ఢిల్లీ ప్రభుత్వం తొలిసారిగా నగరంలో కృత్రిమ వర్షం కురిపించేందుకు సిద్ధమైంది. ఈ ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయినట్లు ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఎక్స్ వేదికగా ప్రకటించారు. వాతావరణం అనుకూలిస్తే.. ఈ నెల 29వ తేదీనే ఢిల్లీలో క్లౌడ్ సీడింగ్ ప్రక్రియను చేస్తామని చెప్పారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం అక్టోబర్ 28, 29, 30 తేదీల్లో ఢిల్లీ ఆకాశం మేఘావృతమై ఉండే అవకాశం ఉన్నందున.. 29న ప్రయోగానికి అనుకూల పరిస్థితులు ఉంటాయని ప్రభుత్వం ఆశా భావం వ్యక్తం చేసింది.

### అసలేమిటీ కృత్రిమ వర్షం..?

కృత్రిమ వర్షాన్ని క్లౌడ్ సీడింగ్ అని కూడా పిలుస్తారు. ఈ విధానంలో శాస్త్రవేత్తలు ముందుగా వర్షం కురిపించడానికి అనుకూలంగా ఉండే మేఘాలను గుర్తిస్తారు. ఆ మేఘాల్లో సరిపడా తేమ ఉన్నప్పటికీ.. వర్షపు బిందువులు ఏర్పడేందుకు సరైన కేంద్రకాలు లేని పక్షంలో ఈ ప్రక్రియను చేపడతారు. అంటే సిల్వర్ అయోడైడ్, పొటాషియం అయోడైడ్ వంటి రసాయన ఉత్ప్రేరకాలను విమానాలు లేదా హెలికాప్టర్ల ద్వారా మేఘాల మీదకు చల్లుతారు. ఈ రసాయనాలు మేఘాల్లోని తేమతో కలిసి వర్షపు బిందువులు ఏర్పడేందుకు సహకరిస్తాయి. కొన్ని సందర్భాల్లో పొడి మంచును కూడా ఉపయోగించి మేఘాలు చల్లబడేలా చేసి వర్షం కురిసేలా చేస్తారు.

ఈ ప్రయోగం విజయవంతం కావాలంటే.. వాతావరణంలో తగినంత తేమ ఉండాలి. అలాగే గాలి వేగం అనుకూలంగా ఉండటం కూడా చాలా అవసరం. ఇదంతా జరిగి కృత్రిమ వర్షం కురవడం వల్ల.. గాలిలో ఉన్న దుమ్ము, ధూళి, కాలుష్య కణాలు కింద పడిపోతాయి. ఫలితంగా పరిసరాలు, పర్యావరణం శుభ్రంగా మారుతుంది. అందుకే సర్కారు ఈ కృత్రిమ వర్షాన్ని కురిపించాలని చూస్తోంది. చూడాలి మరి ఏం జరగనుందో

### స్వచ్ఛమైన గాలి కూడా కరువాయె

ఏటా దీపావళి పండుగ వచ్చిందంటే చాలు దిల్లీలో గాలి నాణ్యత బాగా తగ్గిపోతుంది. ఈసారి కూడా దీపావళి బాణసంచాల ఎఫెక్ట్తో దేశ రాజధానిలో గాలి నాణ్యత తీవ్ర ప్రతికూల స్థాయికి దిగజారింది. అక్కడి ప్రజలు పీల్చుకోవడానికి స్వచ్ఛమైన గాలి కూడా కరువైంది. దీంతో శ్వాసకోశ సమస్యలు, ఉబ్బసం, అలర్జీలు కలిగిన వారు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీ కావు. ఈనేపథ్యంలో ప్రతీ ఏడాదిలాగే ఈసారి సైతం వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి 'గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్' (జీఆర్ఏపీ)ను అమలు చేస్తున్నారు. దిల్లీలో నిర్మాణ పనులపై తాత్కాలిక నిషేధం విధించారు. వాహనాల రాకపోకలను పరిమితం చేయడానికి అనేక చర్యలు తీసుకున్నారు. కానీ ఈ కంటి తుడుపు చర్యలతో వాయుకాలుష్యం తగ్గేది అంతంత మాత్రమే. వాయుకాలుష్యాన్ని గణనీయ స్థాయిలో తగ్గించాలంటే, ప్రజలకు ఊరట కల్పించాలంటే కృత్రిమ వర్షాన్ని కురిపించాల్సిందే. గత కొన్ని దశాబ్దాల్లో దిల్లీలో ఏర్పడిన ప్రభుత్వాలన్నీ కృత్రిమ వర్షం ప్రతిపాదనపై చర్చించాయి. కానీ ఆ దిశగా ఒక్క అడుగు కూడా వేయలేకపోయాయి. సాంకేతిక సమస్యలు, సంక్లిష్టమైన అనుమతి ప్రక్రియల వల్లే ఇలా జరిగింది.



సూర్య
www.suryaa.com
ఆదివారం అనుబంధం
26.10.2025



ఈ ఏడాది ఫిబ్రవరి చివరి వారంలో దిల్లీ అధికార పీఠాన్ని బీజేపీ చేపట్టింది. దిల్లీ పర్యావరణ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంజీందర్ సింగ్ సిర్సా కృత్రిమ వర్షాన్ని కురిపించి తీరుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎట్టకేలకు ఈ ఏడాది జూన్ మూడోవారంలో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) గుడ్ న్యూస్ చెప్పింది. దిల్లీలో కృత్రిమ వర్షాన్ని కురిపించే ప్రతిపాదనకు ఐఎండీ పచ్చజెండా ఊపింది. ఉత్తరప్రదేశ్లోని ఐఐటీ కాన్పూర్ సహకారంతో ఈ ప్రాజెక్టును అమలు చేస్తామని మంజీందర్ సింగ్ సిర్సా అప్పట్లో వెల్లడించారు. ఈక్రమంలో వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాల నుంచి అనుమతులనూ ఆయన పొందారు. దీనిపై విపక్ష ఆమ్ ఆద్మీ పార్టీ నేత, దిల్లీ మాజీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ ఘాటుగా స్పందించారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు దిల్లీలో కృత్రిమ వర్షాన్ని కురిపించే అనుమతుల కోసం కేంద్ర పర్యావరణ మంత్రికి ఎన్నో లేఖలు రాశానని, వాటికి అస్సలు స్పందన రాలేదన్నారు.

## కృత్రిమ వర్షంతో వాయు కాలుష్యానికి తాత్కాలిక అడ్డుకట్ట

"గత కొన్ని సంవత్సరాలుగా ఏటా దీపావళి తర్వాత దిల్లీలో గాలి నాణ్యతా సూచిక (ఏక్యూఐ) 500 దాటుతోంది. ఇలాంటి ప్రతికూల వాతావరణంలో శ్వాస తీసుకోవడానికి కూడా జనం ఇబ్బందిపడతారు. ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పు కలుగుతుంది. ఒకవేళ దిల్లీలో కృత్రిమ వర్షాన్ని కురిపిస్తే పర్టిక్యులేట్ మ్యాటర్ (పీఎం) 2.5 కణాలు, పీఎం 10 కణాలు, సల్ఫర్ ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, బెంజీన్ వంటి విషపూరిత కారకాలు నేలపై పడిపోతాయి. దీనివల్ల వాయు కాలుష్య స్థాయులు తాత్కాలికంగానైనా తగ్గుతాయి" అని కేంద్ర కాలుష్య నియంత్రణ కమిటీ సభ్యుడు, పర్యావరణ నిపుణుడు డాక్టర్ అనిల్ గుప్తా 'ఈటీవీ భారత్'కు వివరించారు.

## ఈ 11 విభాగాల అనుమతి తప్పనిసరి

ఐఐటీ కాన్పూర్ ప్రకారం కృత్రిమ వర్షం కురిపించడానికి 11 ప్రభుత్వ విభాగాల అనుమతులను పొందాల్సి ఉంటుంది. ఈ జాబితాలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, రక్షణ శాఖ, హోం శాఖ, స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్పీజీ), పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల శాఖ, దిల్లీ ప్రభుత్వం ఉన్నాయి. భారత విమానాశ్రయ అథారిటీ, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, భారత వాతావరణ శాఖ, కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు, భారత పురావస్తు సర్వే విభాగం, విమానయాన శాఖ - పౌర భద్రతా బ్యూరోల నుంచి సైతం అనుమతులు తీసుకోవాలి.

## కృత్రిమ వర్షాన్ని ఎలా కురిపిస్తారు?

క్లౌడ్ సీడింగ్ అనే టెక్నిక్ ద్వారా కృత్రిమ వర్షాన్ని కురిపిస్తారు. ఇందులో భాగంగా సిల్వర్ అయోడైడ్, పొటాషియం అయోడైడ్, డ్రై ఐస్ వంటి రసాయనాల మిశ్రమాన్ని విమానాలు, హెలికాప్టర్ల నుంచి మేఘాలలోకి చల్లుతారు. అమెరికాకు చెందిన 'సెస్నా' రకం విమానాలను ఇందుకోసం వినియోగిస్తారు. ఈ విమానాలు మేఘాలపై నిర్ణీత ఎత్తులోకి వెళ్తాయి. అక్కడి నుంచి మేఘాలపైకి రసాయనాల మిశ్రమాన్ని చల్లుతాయి. ఈ రసాయనాలు మేఘాలలోని నీటి ఆవిరిని, తేమను తమవైపుగా ఆకర్షిస్తాయి. తదుపరిగా ఆ నీటి ఆవిరి, తేమ కలిసిపోయి ఘనీభవించిన బిందువులు ఏర్పడుతాయి. ఇవే చివరికి వర్షంగా కురుస్తాయి. ఈ పద్ధతిలో వర్షాన్ని కురిపించడానికి దాదాపు 30 నిమిషాల సమయం పడుతుంది. క్లౌడ్ సీడింగ్లో 2 రకాలు ఉన్నాయి. అవి హైగ్రోస్కోపిక్ క్లౌడ్ సీడింగ్, గ్లేసియోజెనిక్ క్లౌడ్ సీడింగ్.

### హైగ్రోస్కోపిక్ క్లౌడ్ సీడింగ్ :

ఈ పద్ధతి ద్వారా క్లౌడ్ సీడింగ్ చేస్తే మేఘంలోని నీటి బిందువులు త్వరగా ఒకచోట విలీనం అవుతాయి. అవన్నీ కలిసిపోయి పెద్దపెద్ద నీటి బిందువులుగా ఏర్పడతాయి. చివరికి ఇవన్నీ ఏకమై వర్షాన్ని కురిపిస్తాయి. ఈ పద్ధతిలో క్లౌడ్ సీడింగ్ చేసే క్రమంలో ఉప్పు కణాలను సాధారణంగా మేఘాల బేస్ వద్ద చల్లుతారు.

### గ్లేసియోజెనిక్ క్లౌడ్ సీడింగ్ :

ఈ పద్ధతి ద్వారా క్లౌడ్ సీడింగ్ చేస్తే బాగా చల్లగా ఉన్న మేఘాల్లో మంచు పేరుకుపోయే ప్రక్రియ వేగవంతం అవుతుంది. తదుపరిగా ఆ మంచులో ఏర్పడే కేంద్రకం అనేది వర్షానికి దారితీస్తుంది.

## క్లౌడ్ సీడింగ్ను ఎక్కడ చేశారు?

భారతదేశంలో ఇప్పటివరకు ఒక్కసారి కూడా క్లౌడ్ సీడింగ్ చేయలేదు. ఐఐటీ కాన్పూర్ 2024లో దీనిపై ఒక ప్రయోగాన్ని నిర్వహించాలని భావించినా తర్వాత దాన్ని వాయిదా వేసింది. కానీ 2023 డిసెంబరులో పాకిస్థాన్లోని లాహోర్లో క్లౌడ్ సీడింగ్ నిర్వహించారు. దీనివల్ల అక్కడ గాలి నాణ్యత 300 నుంచి 189కి తగ్గింది. అయితే, రెండు రోజుల్లోనే ఆ నగరంలో మళ్లీ గాలి నాణ్యత క్షీణించింది.

## పైలట్ ప్రాజెక్ట్ ముఖ్యాంశాలు

ఐఐటీ కాన్పూర్ శాస్త్రవేత్తల బృందం ఆధ్వర్యంలో దిల్లీలో కృత్రిమ వర్షం కురిపిస్తారు.

ఈ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.3.21 కోట్లు. మొత్తం ఖర్చును దిల్లీ ప్రభుత్వమే భరిస్తుంది.

దిల్లీలో కృత్రిమ వర్షాన్ని కురిపించే ముందు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) నుంచి కీలక సమాచారాన్ని పొందాలి. దిల్లీ నగరంపై మేఘాలు ఏ స్థానంలో ఉన్నాయి? ఎంత ఎత్తులో ఉన్నాయి? వాటిలో తేమ ఎంత ఉంది? గాలి దిశ ఎటువైపుగా ఉంది? అనే వివరాలతో రియల్ టైమ్ సమాచారాన్ని ఐఎండీ ఇస్తుంది. ఆ తర్వాతే కృత్రిమ వర్షాన్ని కురిపించాలి.

ఈ ప్రయోగంలో ప్రధానంగా నింబోస్ట్రాటస్ మేఘాలను ఎంపిక చేస్తారు. ఇవి 500 నుంచి 6000 మీటర్ల ఎత్తులో ఉంటాయి. వీటిలో కనీసం 50 శాతం తేమ ఉండాలి.

ఇందుకోసం ఐదు 'వీటీ సెస్నా' విమానాలను వినియోగిస్తారు. వీటిలో నుంచి మేఘాలపైకి సిల్వర్ అయోడైడ్, అయోడిన్ ఉప్పు, రాతి ఉప్పుల ప్రత్యేక మిశ్రమాన్ని చల్లుతారు.

ప్రతి విమానం కనీసం 100 చదరపు కి.మీ విస్తీర్ణంలో, దాదాపు గంటన్నర పాటు ఎగురుతూ ప్రత్యేక మిశ్రమాన్ని చల్లాల్సి ఉంటుంది.

ఈ విమానాలను రాష్ట్రపతి భవన్, ప్రధానమంత్రి నివాసం, పార్లమెంట్ భవనం వంటి ప్రత్యేక ప్రదేశాల్లోని గగనతలంలోకి ఎంటర్ కానివ్వరు.

కృత్రిమ వర్షం కురవడం మొదలయ్యాక ప్రత్యేక పర్యవేక్షణ స్టేషన్ల ద్వారా గాలి నాణ్యతపై పడుతున్న ప్రభావాన్ని లైవ్లో విశ్లేషిస్తారు.

## ప్రతికూలతలు, సవాళ్లు

పర్యావరణం, ఆరోగ్యంపై ప్రభావం : కృత్రిమ వర్షంలో ఉపయోగించే సిల్వర్ అయోడైడ్ వంటి రసాయనాల వల్ల పర్యావరణం, నేల, నీరు, జలచరాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. వీటి వల్ల శ్వాసకోశ సమస్యలు, ఇతర ఆరోగ్య ప్రమాదాలు కలగొచ్చు.

సహజ వాతావరణ సీజన్లకు అంతరాయం : ఏదైనా ఒక ప్రాంతంలో కృత్రిమ వర్షాన్ని కురిపిస్తే చుట్టుపక్క ప్రాంతాల సహజ వర్షపాత చక్రానికి అంతరాయం కలుగుతుంది. దీని వల్ల ఇతర ప్రాంతాల్లో ఊహించని కరువులు, వరదలు సంభవించొచ్చు. వ్యవసాయం, పర్యావరణ వ్యవస్థలు ప్రతికూలంగా ప్రభావితం కావచ్చు.

### అధిక ధర :

కృత్రిమ వర్షం కురిపించే ప్రక్రియ చాలా ఖరీదైంది. విమానం, రసాయన మిశ్రమాలు, సాంకేతిక పరికరాలకు భారీగా ఖర్చు చేయాల్సి వస్తుంది.

### పరిమిత విజయం,

అనిశ్చిత ఫలితాలు : ఆకాశంలో తగినంత పరిమాణంలో, తగిన రకాల మేఘాలు ఉన్నప్పుడే కృత్రిమ వర్షం కురిపించే ప్రక్రియ ప్రభావవంతంగా ఉంటుంది. ఫలితాలు ఎల్లప్పుడూ ఆశాజనకంగానే ఉంటాయని చెప్పలేం. వాతావరణ పరిస్థితులపై దాని సక్సెస్ రేటు ఆధారపడి ఉంటుంది. ఈ పద్ధతి ఎల్లప్పుడూ ఆశించిన స్థాయిలో వర్షపాతాన్ని అందించదు. కొన్ని సందర్భాల్లో అధిక వర్షపాతం వరదలు రావచ్చు. ఇంకొన్నిసార్లు కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉంటుంది. కృత్రిమ వర్షం వల్ల కలిగే దీర్ఘకాలిక దుష్ప్రభావాలను పూర్తిగా అర్థం చేసుకోవడానికి పరిశోధనలు జరుగుతున్నాయని భారత వాతావరణ శాస్త్రవేత్త నరేష్ తెలిపారు.



# ప్రాచీన భారతదేశ వారసత్వం నుండి ఆధునిక కాలం వరకు..



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
26.10.2025



**సింధులోయ నాగరికత – ఆవిష్కరణ ::**

బ్రిటిష్ వలస పాలనా కాలంలో, భారతీయులను ఏ చరిత్ర లేనివారి గా, సంస్కృతి హీనులుగా, చిత్రీకరించడం మరియు చిన్నచూపు చూడడం జరిగింది. ఆ సమయంలో, క్రీ.పూ. 3300 నుండి 1300 వరకు విలసిల్లిన సింధులోయ నాగరికత (హరప్పన్ సివిలైజేషన్) యొక్క ఆవిష్కరణ, మనకు మన గొప్ప దనాన్ని చెప్పి, మనలో ఆత్మ విశ్వాసం నింపింది. ఈ నాగరికత ప్రపంచంలోని మొదటి ప్రధాన నగర సమాజాలలో ఒకటిగా నిలిచింది. మోహెంజోదారో, హరప్పా, ధోలవీర వంటి పట్టణాల ద్వారా మన పూర్వీకుల సాంకేతిక, సామా జిక ఆవిష్కరణలను ఈ నాగరికత వెలుగులోకి తెచ్చింది.

2025లో, ఈ నాగరికత ఆవిష్కరణకు శతాబ్ది సంబరాలు జరుపు కుంటూ, భారత ప్రభుత్వం అంతర్జాతీయ సమ్మేళనాలు నిర్వహించింది. జనవరి 5 – 7 న చెన్నైలో జరిగిన 'సింధు నాగరికత ఆవిష్కరణ – శతాబ్ది' అంతర్జాతీయ సమ్మేళనం ప్రపంచవ్యాప్త మేధా వులను ఆకర్షించింది. తమిళనాడు ముఖ్యమం త్రి ఎం.కె. స్టాలిన్ గారు ఈ సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ, సింధు లిపి డీకోడింగ్ కోసం ఒక మిలియన్ డాలర్ల బహుమతి ప్రకటించారు. ఆగస్టు 20 – 22 న గ్రేటర్ నోయిడాలో భారత పురావస్తు సర్వే ఆధ్వర్యంలో 'సింధు లిపి డీసిఫర్మెంట్' సమ్మేళనం జరిగింది. యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్లైన మోహెంజోదారో శిథిలాల రక్షణపై కూడా ప్రత్యేక చర్చలు జరిగాయి. ఇవి మన చరిత్రను వలస ప్రభావం నుండి విముక్తి చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

**నగర నిర్మాణం మరియు విదేశీ వ్యాపారం ::**

సింధులోయ నాగరికత ప్రపంచ చరిత్రలో మొదటి నగర వ్యవస్థలలో ఒకటి. మోహెంజోదారోలోని మహా స్నానగృహం, డ్రైనేజీ వ్యవస్థలు, ఇటుకలతో కట్టిన భవనాలు, ఇవన్నీ ఆధునిక ఇంజనీరింగ్కు ముందస్తు రూపాలు. లోథల్లోని పురాతన డాక్యార్డ్ ప్రపంచంలోని అత్యంత పురాతన సముద్ర వ్యాపార ఓడరేవుగా గుర్తింపబడింది. ఇక్కడి నుండి మెసొపొటేమియా (ఇప్పటి ఇరాక్), ఒమాన్తో పూసలు, రత్నాల రాళ్ళు, దంతాలు, గవ్వలు ఎగుమతి చేశారు. ఈ వ్యాపారం ప్రపంచంతో మన పూర్వీకుల సంబంధాలను సూచిస్తుంది. అంతేగాక మన పూర్వీకులు ఆర్థికంగా ఎంత బలంగా ఉండేవారో తెలియజేస్తుంది.

2025లో తాజా పురావస్తు ఆవిష్కరణల్లో, రాజస్థాన్లోని జైసల్మేర్ జిల్లాలో రతడియా రీ ధేరి వద్ద 4,500 సంవత్సరాల పాత హరప్పన్ నాగరికతకు చెందిన అవశేషాలు వెలుగులోకి వచ్చాయి. ఇది థార్ ఎడారి ప్రాంతంలో కనుగొనబడిన తొలి ఇలాంటి ఆవిష్కరణగా విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదే సమయంలో, గుజరాత్లోని కచ్ ప్రాంతంలో కేరళ విశ్వవిద్యాలయ పరిశోధకులు 5,300 సంవత్సరాల పాత ప్రాథమిక హరప్పా స్థిర నివాసాలను గుర్తించారు. జూలైలో విడుదలైన త్రిమితీయ దపునర్నిర్మాణాలు, ఆ నాగరికత కాలంలో ప్రజల జీవనశైలిని మరింత స్పష్టంగా మన ముందుకు తెచ్చాయి.

ఈ ఆవిష్కరణలు భారత ఉపఖండచరిత్రను 'అద్వితీయ మైనది' గా మాత్రమే కాకుండా, ప్రాచీన కాలంలోనే ప్రపంచంతో మన పూర్వీకుల సంబంధాలను సూచిస్తుంది. నేటి వాతావరణ మార్పు సవాళ్లను దృష్టిలో ఉంచుకుంటే, హరప్పన్ల స్థిరమైన నీటి నిర్వహణ పద్ధతుల నుండి మనం అమూల్యమైన పాఠాలు నేర్చుకోవచ్చు.




**సింధులిపి రహస్యం – తాజా ప్రయత్నాలు ::**

సింధులిపి, 400 కి పైగా చిహ్నాలతో కూడిన ఈ రహస్య లిపి. ఇంకా పూర్తిగా చదువబడలేదు. ఇది చిత్రాత్మక, ధ్వని ఆధారిత వ్యవస్థగా అంచనా వేయబడుతోంది. ఈ లిపి చదివితే, మన పూర్వీకుల రోజువారీ జీవితం, వ్యాపారం, మత విశ్వాసాల గురించి మరిన్ని వివరాలు తెలుస్తాయని చరిత్రకారులు భావిస్తున్నారు.

తమిళనాడు ప్రభుత్వం 2025 జనవరి 27న ఒక మిలియన్ డాలర్ల బహుమతిని ప్రకటించింది. ఈ ప్రకటన ప్రపంచవ్యాప్తంగా విశేష ఆసక్తిని రేకెత్తించింది. భారత పురావస్తు సర్వే, ఆగస్టులో జరిగిన ఒక సమ్మేళనంలో హరప్పన్ ముద్రల డిజిటలీకరణకు కృత్రిమ మేధస్సు సాధనాల వినియోగంపై చర్చించింది. అయితే, సెప్టెంబర్ 2025 నాటికి గణనీయమైన పురోగతి అంతగా కనిపించలేదు. ఫిబ్రవరి 2025లో ప్రచురితమైన "సింధు లోయ లిపి డీసిఫరింగ్" అనే పుస్తకం, కృత్రిమ మేధస్సు ఆధారంగా కొత్త ఆలోచనలను అందించింది. అయినప్పటికీ, పూర్తి డీకోడింగ్ ఇంకా సాధ్యంకాలేదు.

అయితే, ఈ విషయంలో భారత్ చైనా ల మధ్య సహకారంతో భవిష్యత్తులో కొన్ని విజయాలు సాధించే అవకాశం ఉంది.

**సింధులోయ నాగరికత క్షీణత ::**

ఈ క్రీ.పూ. 1900 తర్వాత నుండి క్రమంగా క్షీణించింది. వాతావరణము లోని మార్పులే ప్రధాన కారణాలుగా చెప్పబడుతున్నాయి. సుమారు 4,200 సంవత్సరాల క్రితం రుతుపవనాల వర్షాలు గణనీయంగా తగ్గిపోవడం, సరస్వతి నది ఎండిపోవడం, అలాగే పొడిగాల ప్రభావం వలన వ్యవసాయం మరియు పట్టణ జీవనంపై తీవ్ర ప్రభావానికి లోనయ్యాయి. అదనంగా, అడవులను కొట్టివేయడం మరియు ప్రకృతి వనరుల అధిక వినియోగం వంటివి కూడా ఈ క్షీణతకు కారణమయ్యాయి.

ఈ మార్పుల ఫలితంగా, ప్రజలు పట్టణాల నుండి గ్రామీణ ప్రాంతాలకు వలసలు వెళ్ళారు. తద్వారా, కేంద్రీకృత నగర నాగరికత క్రమంగా బలహీనమైంది.

భారతీయ విజ్ఞాన సంస్థ (ఐ ఐ ఎస్ సి) సెప్టెంబర్ 2025 ప్రారంభంలో ప్రచురించిన పరిశోధనలో, మాన్సూన్ వర్షపాతం మార్పులకు స్పష్టమైన ఆధారాలు లభించాయి. ఈ మార్పులు హరప్పన్ నాగరికత క్షీణతతో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉన్నాయని అధ్యయనం సూచిస్తోంది.

**దక్షిణ భారతానికి వలసలు – సాంస్కృతిక సమ్మేళనం ::**

సింధులోయ నాగరికత క్షీణదశలో, కొంతమంది ప్రజలు దక్షిణాపథం (ఇప్పటి దక్షిణ భారతం) వైపు వలస వెళ్లారని ఒక అంచనా. క్యాలిఫోర్నియా విశ్వవిద్యాలయం, బెర్క్లే జూన్ 26, 2025న ప్రచురించిన పరిశోధనలో, భారతీయ జన్యు సమూహాలలో సింధు లోయ ప్రజల నుండి దక్షిణ భారతానికి క్రమంగా వలసలు జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి.

**సాంస్కృతిక వారసత్వం – పశుపతి నుండి శివుడు, అమ్మతల్లి వరకు ::**

సింధునాగరికత కాలంలోని ఆచారాలు, మోహెంజోదారో ముద్రలలో యోగా లాంటి పశుపతి (శివుడు), అమ్మ తల్లి ఆకృతులు (అమ్మతల్లి ఆరాధన), ఇప్పటి హిందూ సంప్రదాయాలలో కొనసాగుతున్నాయి. ఇవి కొనసాగు తున్న మత సంప్రదాయాలను ఆరాధనలను చూపిస్తాయి.

2025 జనవరి 5–7 లో జరిగిన సమ్మేళనంలో సింధులోయ నాగరికత మరియు తర్వాతి సంస్కృతుల మధ్య స్పష్టమైన కొనసాగుదల ధృవీకృతమైంది. గ్రెగ్ జామిసన్ ప్రకారం, సింధు మరియు తర్వాతి సంస్కృతుల మధ్య స్పష్టమైన కొనసాగుదల ఉంది. ఏదేమైనా, సింధులోయ నాగరికత కేవలం మన గతంగా కాకుండా, ఈ నాగరికత గొప్పతనం, స్థిరమైన నగరాలు, ఆధ్యాత్మిక లోతు మన భవిష్యత్తు దిశను కూడా నిర్దేశిస్తోంది. 2025లో జరిగిన సమ్మేళనాలు, ఆవిష్కరణలు మనలో గర్వాన్ని మరింత పెంచాయి.ఇదంతా మనల్ని కేవలం 'వలస పాలనా బాధితులు' అన్న భావన నుండి బయటకు తీసుకువచ్చి, ఒక అద్భుతమైన సమాజ నిర్మాతలుగా ప్రపంచానికి పరిచయం చేస్తుంది.

– అశోక్ గుంటుక . 9908144099)



సూర్య
www.suryaa.com
ఆదివారం అనుబంధం
26.10.2025

# ప్రకృతి వ్యవసాయం వైపు నడిపించిన పుత్రశోకం

**ఫుడ్ పాయిజన్‌తో మృతి చెందిన కుమారుడు**

**ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను విక్రయిస్తూ ఉపాధి పొందుతున్న ICRP నూకరత్నం**

**ఎం.గణేశ్,**
**సూర్య ప్రధాన ప్రతినిధి**

మహిళా రైతుకు ఇద్దరు అబ్బాయిలు సంతానం. పెద్దల నుంచి వచ్చిన ఆస్తి. చిన్న నాటి నుంచే అలవాటుపడ్డ వ్యవసాయ పనులు. వ్యవసాయమే ప్రధాన జీవనాధారం. అల్లారు ముద్దుగా పెంచుకున్న కుమారులను చదివిస్తూ హాయిగా సాగిపోతున్న జీవనం. ఇంతలో చిన్న కుమారుడికి వరిబీజంలో వాపు వచ్చింది. వైద్యుల సూచనల మేరకు ఆపరేషన్ చేయించారు. ఇంతలోనే పిడుగులాంటి విషయం తెలిసింది. తిన్న ఆహారం విషమైంది. ఆసుపత్రి లో చికిత్స చేయించినా ఉపయోగం లేకుండాపోయింది. పది ససంవత్సరాల ముద్దు బిడ్డ కన్ను మూశాడు. మహిళా దంపతులు గుండెలు పగిలేలా విలపించారు. రసాయన వ్యవసాయం వలన అందరి ఆరోగ్యాలు పాడవుతున్నాయని గ్రహించారు. ప్రకృతి వ్యవసాయమే మార్గమని గుర్తించారు. వారి జీవన విధానం వివరాలివి

అనకాపల్లి జిల్లా మునగపాకు మండలం గణపతి గ్రామానికి చెందిన మహిళా రైతు నూక రత్నం రైతు సాధికార సంస్థ ద్వారా అమలు చేస్తున్న "ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం కార్యక్రమం లో చూచుకొండ గ్రామం ఐ సి ఆర్ పి గా పని చేస్తున్నారు. భర్త ఆదిబాబు వ్యవసాయం చేస్తున్నారు. వీరికి ఒక కుమారుడు. నాగేశ్వరరావు హైదరాబాదు లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నారు. చిన్న కుమారుడు హరిబాబు .భార్యాభర్తలు ఇద్దరు తమకున్న 2.60 ఎకరాల భూమిలో ప్రధాన పంటగా చెరకును కొన్ని సంవత్సరాలుగా సాగుచేస్తున్నారు.

**ఫుడ్ పాయిజన్ తో కుమారుడి మరణం**

చిన్న కుమారుడు హరిబాబు (10 సంవత్సరాలు) ఐదో తరగతి చదువుకుంటున్న సమయంలో వరిబీజంలో వాపు వచ్చింది. వైద్యులను సంప్రదిస్తే శస్త్రచికిత్స చేయించాలని సూచించారు. వైద్యుల సలహామేరకు తాళపాలెం పట్టణంలో శస్త్రచికిత్స చేయించారు. 3 రోజుల పాటు ఆసుపత్రిలో ఉంచి ఇంటికి తీసుకొచ్చారు. రెండు రోజుల తర్వాత పిల్లాడికి కడుపు నొప్పిగా ఉందని చికిత్సకోసం తీసుకెళితే ఫుడ్ పాయిజన్ అయినట్లు వైద్యులు చెప్పారు. చికిత్స చేస్తుండగానే మరణించాడు. అల్లారు ముద్దుగా పెరిగిన చిన్న కుమారుడు ఫుడ్ పాయిజన్(ఆహారం విషంగా మారడం) తో మరణించడం అ తల్లిని కుంగదీయలేదు. ప్రజల గురించి ఆలోచించింది. తన బిడ్డలాగా ఎవరు మరణించరాదని ఆలోచించింది. అనేక జబ్బులకు మనం తినే ఆహారమే ప్రధానమని గ్రహించింది. ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయ వ్యవసాయ విధానాలను, పాటించే పద్ధతులను అర్థం చేసుకుంది.

**ఐ సి ఆర్ పి గా గుర్తించిన రైతు సాధికార సంస్థ**

రైతు సాధికార సంస్థ సిబ్బంది ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. 2021లో ఆమె ICRP సలహా మేరకు. ప్రకృతి వ్యవసాయం పద్ధతులలో సాగు చేయడం ప్రారభించారు. మొదట్లో 12 సెంట్ల భూమిలో కాకరకాయ, బెండకాయ, వంకాయ, టమోటా వంటి కూరగాయల తో సాగు మొదలుపెట్టింది. ప్రస్తుతం 2 ఎకరాలు 50 సెంట్ల భూమిలో పూర్తిగా ప్రకృతి వ్యవసాయం పద్ధతులనే అనుసరిస్తూ వ్యవసాయం చేస్తోంది. దీంతో రైతు సాధికార సంస్థ 3 సంవత్సరాల క్రితం ఐ సి ఆర్ పి గా గుర్తించి చూచుకొండ గ్రామం బాధ్యతలు అప్పగించింది. సొంత పొలంలో పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండిస్తూ రైతుల్లో చైతన్యం కలిగిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన కల్పిస్తున్నారు.



**ఏటీఎం తో నిత్య ఆదాయం పొందుతున్నారు..**

తనకున్న మొత్తం 2.60 ఎకరాల్లో ప్రధాన పంట చెరకు కాగా అందులో 20 సెంట్లలో ఏటీఎం మోడల్ ను సాగుచేస్తున్నారు. ఆకుకూరలు , కూరగాయలు, తీగాజాతి, పుష్పజాతి, నునేజాతి వంటి మొత్తం 19 రకాల విత్తనాలను వేశారు. పండించిన ఉత్పత్తులను స్తానిక రైతు కుటుంబాలు కొనుగోలు చేస్తున్నాయి . ప్రతి రోజు ఏటీఎం ద్వారా రూ.2 వేల వరకు ఆదాయం సమకూరుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చెరకు ప్రధాన పంట ద్వారా ఏట రూ.2 లక్షల వరకు ఆదాయం వస్తుందని తెలిపారు. పండించిన చెరకు పంట ద్వారా బెల్లాన్ని తయారుచేసి విక్రయిస్తూ లాభాలు గడిస్తున్నారు. ఆన్ లైన్‌లో వచ్చే ఆర్డర్లు తీసుకొని విక్రయిస్తున్నారు. అంతేకాదు పక్క రైతులు పండించిన దిగుబడులను ప్రాసెస్ చేసి విక్రయిస్తూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వ్యవసాయం లో రసాయనాలు, పురుగు మందులు వినియోగించే సమయంలో 2.60 ఎకరాలకు రూ. 60 వేల పెట్టుబడి పెడితే 20 వేల రూపాయలు మిగిలేవి కాదని, ప్రకృతి వ్యవసాయం లో రూ.20 వేలు ఖర్చు చేస్తే 60 వేలు మిగులుతున్నాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆన్లైన్ మార్కెటింగ్ వైపు అడుగులు వేసి అధిక లాభాలను ఆర్జిస్తున్నారు.

**అమ్మ పేరుతో బెల్లం , ప్రకృతి ఉత్పత్తుల విక్రయం**

ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సూచనల మేరకు మొదటగా %వీణా% మరియు కలెక్టర్ కార్యాలయాల వద్ద ఉత్పత్తుల విక్రయాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం %ా=ణజ% ఆధ్వర్యంలో ఆన్లైన్ మార్కెటింగ్ ద్వారా, అలాగే వారపు మార్కెటింగ్ స్టాల్ల ద్వారా బియ్యం, నువ్వుల నూనె, పప్పులు, బెల్లం, కూరగాయలు మొదలైనవి విక్రయిస్తోంది. 25 కేజీల బియ్యం బస్తా రూ.1300కు, అమ్మ పేరుతో బ్రాండ్ ను ఏర్పాటుచేసుకోని బెల్లం విక్రయాలు చేస్తున్నరు . వారి పొలం లో ప్రకృతి చేరుకును తీసి పొలంలోనే ఏర్పాటు చేసుకున్న గానుగ ద్వారా అచ్చుల బెల్లం తాయారు చేస్తారు . ఒక కేజీ బెల్లం రూ.60 చొప్పున విక్రయిస్తోంది.. ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ మండల స్థాయిలో ప్రశంసలు అందుకుంటూ కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచుతూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తూ నూకరత్నం సంతోషకరమైన జీవితం గడుపుతున్నారు.

**ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి –ఐసీఆర్పీ నూకరత్నం.**

గతంలో ఆర్థిక మరియు అనారోగ్య సమస్యలతో కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాము. నేను కూడా గార్మెంట్ పరిశ్రమలో పని చేసా. ఆర్థికంగా స్థిరత్వం లేకపోయినా ప్రస్తుతం ఆరోగ్యం మెరుగవ్వడమే గాకుండా భూమి సారవంతమైంది. పురుగుల సంఖ్య పెరిగింది. నీటి వినియోగం తగ్గింది. తన కుటుంబంలో జరిగిన దురదృష్టకర సంఘటన జీవితాన్ని ఓ మలుపు తిప్పింది. నాలాగా మరొక తల్లి ఆ బాధను అనుభవించకూడదన్న తలంపుతో ప్రకృతి వ్యవసాయం ప్రారంభించాను. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలన్నదే నా సంకల్పం.

---




చియన్ విక్రమ్ కొడుకు ధృవ్ విక్రమ్ హీరోగా నటించిన సినిమా బైసన్ కాల మాదన్. దీన్ని తమళ్లో గత వారం 17నే రిలీజ్ చేశారు. తాజాగా ఇప్పుడు తెలు గులో బైసన్గా రిలీజ్ చేశారు. తమిళంలో మంచి హిట్ టాక్ తెచ్చుకున్న ఈ మూవీ తెలుగులో ఎంత మేరకు వర్కౌట్ అయింది అనేది ఈ రివ్యూలో చూద్దాం

**కథ :** 1994లో ఆసియా గేమ్స్ జపాన్లో జరిగాయి. అందులో కబడ్డి ప్లేయర్గా తమిళనాడు నుంచి కిట్టన్ (ధృవ్ విక్రమ్) ఎంపిక అవుతాడు. తమిళనాడులో ఎక్కడో ఓ చిన్న మారుమూల ప్రాంతం నుంచి వచ్చిన కిట్టన్ కథనే ఈ బైసన్ మూవీ. తన ప్రాంతంలో రెండు వర్గాల మధ్య ఉన్న పగలు, ప్రతికారాలు, అతని సామాజిక అంశం.. కిట్టన్ లక్ష్యంపై ఎంత వరకు ప్రతికూలత చూపించాయి ? వాటిని ఎదుర్కొని కిట్టన్ ఇండియన్ కబడ్డి టీంలో ఎలా స్థానం సంపాదించాడు ? చివరికి 12 ఆసియా గేమ్స్లో ఎలాంటి పాత్ర పోషించాడు అనేది ఈ సినిమాలో చూపించారు.

**విశ్లేషణ :** సామాజిక కోణంలో సినిమాలు తీయడంలో తమిళ డైరెక్టర్లకు ప్రత్యేక స్థానం ఉంది. ఇది చాలా సినిమాల్లో ప్రూవ్ అయింది. న్యాచురాలిటీకి చాలా దగ్గరగా సినిమాలు తీస్తారు. అందుకే.. ఆ సినిమాలు తమిళ్లో మాత్రమే కాదు.. తెలుగు లోనూ బాగా ఆడుతాయి. అందులో మారి సెల్వరాజ్ కూడా తక్కువేం కాదు.

ఆయన దర్శకత్వంలో వచ్చిన బైసన్ మూవీ కూడా ఇప్పుడు అదే కోణంలోనిది. గతంలో ఆయన నుంచి వచ్చిన నాలుగు సినిమాల్లానే ఈ బైసన్ మూవీ కూడా సామాజిక కోణంతో చూపించిందే. అయితే ఈ బైసన్ మూవీ.. ఓ రియల్ స్టోరీ. అర్జున అవార్డు అందుకున్న కబడ్డి ప్లేయర్ మనతి గణేషన్ అనే వ్యక్తి జీవిత కథ ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు.

రియల్ స్టోరీ అయినా...తాను అనుకున్న స్టైల్లో, తాను చెప్పాలనుకున్న దాన్ని చాలా స్పష్టంగా చెప్పాడు. ఈ క్రమంలో ఆడియన్ సినిమాకు అత్తుకుపోయేలా చేశాడు. ఎక్కడ కూడా సినిమా నుంచి ఆడియన్ డిస్కనెక్ట్ అవ్వడు. గ్రామీణ ప్రాంతాలు.. అక్కడ ఉండే కట్టుబాట్లు, ఆ టైంలో ఉన్న పగలు ప్రతికారాలను చూపించడంలో వందకు వంద శాతం సక్సెస్ అయ్యాడు. అలాగే 1990స్ లో ఉన్న గ్రామీణ విధానాలను కూడా స్పష్టంగా చూపించాడు.

హీరో పాత్రకు పట్టుమని పది డైలాగ్స్ కూడా ఉండవు. కానీ, ఆ పాత్ర గురించి పది మందికి మించి చెప్పుకునేలా డిజైన్ చేశాడు. ఆ హీరో పాత్ర ఒక్కటే కాదు%ా% సినిమాలో ప్రతి పాత్రను అద్భుతంగా డిజైన్ చేసుకున్నాడు. ప్రతి పాత్ర సినిమాకు ప్రాణంపోశాయి. సినిమాలో రెండు వర్గాలకు నాయకులుగా ఉన్న పాండి రాజ్ (అమీర్), కంద స్వామి (లాల్) నుంచి మొదలు పెడితే ప్రతి పాత్ర గుర్తుండిపోయేలా ఉంది.

ఫస్టాఫ్ మొత్తం ఇంట్రెస్టింగ్గానే సాగుతుంది. సెకండాఫ్ వచ్చే సరికి కొంతమేర ల్యాగ్ కనిపిస్తుంది. దర్శకుడు సినిమాపై ఇంటెన్స్ క్రియేట్ చేయడానికి కథను కాస్త లాగాడు. అలా లాగినా%ా% సినిమాపై పెద్దగా ప్రభావం అయితే చూపిం చలేదు. ప్రీ క్లైమాక్స్లో వచ్చే కొన్ని సీన్స్కు, ఆ పాత్రలకు ఆడియన్స్ కనెక్ట్ అవుతారు. చివరికి సినిమా చూసి ప్రేక్షకుడు తనకు తెలియకుండానే చప్పట్లు కొడుతాడు. ఇక క్లైమాక్స్లో అయితే.. థియేటర్స్ లో చాలా మంది లేచి నిలబడి చప్పట్లు కొట్టడం చూస్తాం. కానీ, సినిమాలో తమిళ నెటివిటీ ఎక్కువ ఉండటం మనం చూస్తాం.

నటీనటుల విషయానికి వస్తే హీరో ధృవ్ విక్రమ్ సినిమా అంతా కనిపిస్తాడు. సినిమాలో ప్రతి క్యారెక్టర్ ది బెస్ట్ ఇచ్చినా%ా% అక్కడ చియన్ విక్రమ్ కొడుకు ధృవ్ విక్రమ్ మార్క్ కనిపిస్తుంది. పెద్దగా డైలాగ్స్ ఏం ఉండవు. అయినా.. ఆ పాత్ర గురించి, నటన గురించి అందరూ మాట్లాడుకుంటారు. అలాగే హీరో తండ్రి పాత్ర చేసిన పశుపతి%ా% గురించి కూడా ప్రత్యేకంగా మాట్లాడుకోవాలి. ఈయన గతంలో సర్పట్ట పరంపర మూవీ చేశాడు. ఆ సినిమాలో చాలా అద్భుతంగా నటించాడు. దానికంటే గుర్తుండిపోయే పాత్ర ఈ బైసన్ మూవీలో చూశాడు. దీనికంటే గొప్పగా ఏం చెప్పలేం. ఇక.. పైన చెప్పినట్టు లాల్, అమీర్, హీరో చెల్లి పాత్రలో చేసిన రాజిషా విజయన్ అందరూ కూడా చాలా గొప్పగా నటించారు. ఇక హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ అయితే%ా% డీ గ్లామర్ పాత్ర అయినా%ా% చాలా బాగా చేసింది.

అలాగే.. కెమెరా పనితనం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. 1990స్ లో గ్రామీణ ప్రాంతాన్ని చూపించాలంటే.. ఆర్ట్ డిపార్ట్మెంట్ తోపాటు కెమెరా మెన్ కూడా బాగా పని చేయాలి. ఇందుకు వందకు వంద మార్కులు పడుతాయి కెమెరా డిపార్ట్మెంట్కు. అలాగే ఆర్ట్ డిపార్ట్మెంట్ కూడా బానే వర్క్ చేసింది. నిర్మాణ విలువలు స్క్రీన్ పై కనిపిస్తున్నాయి. 1990స్ ను క్రియేట్ చేయడానికి వాళ్లు ఎక్కడా కూడా తగ్గలేదు. మ్యూజిక్ కూడా అద్భుతాన్నిక్రియేట్ చేసింది.

**ప్లస్ పాయింట్స్ :** హీరోగా ధృవ్ విక్రమ్ నటన, సినిమాలో ప్రతి పాత్ర ఫర్ఫామెన్స్, కథ, కథనం, ఫస్టాఫ్

**మైనస్ పాయింట్స్ :** తెలుగుతనం లోపించింది.
ఇంటెన్స్ క్రియేట్ చేసే క్రమంలో కొన్ని ల్యాగ్ సీన్స్. కొన్ని ఎక్స్టెక్టెడ్ సీన్స్

మొత్తంగా.. బైసన్.. ఇది చాలా బలమైన కథ.. చాలా బలమైన సినిమా

సూర్య
www.suryaa.com
26.10.2025
ఆదివారం అనుబంధం



26.10.2025 నుంచి 1.11.2025 వరకు

# ద్వాదశరాశి ఫలములు (వార ఫలాలు)

(గమనిక: గోచార రీత్యా చెప్తున్న రాశి ఫలితాలు జనరల్ వి, వ్యక్తిగతంగా ఉద్దేశించి చెబుతున్నవి కావు, వ్యక్తిగత జన్మజాతకంలో అనగా వ్యక్తి జన్మ కుండలి (జన్మించిన సమయం, తేదీ, ప్రదేశం ఆధారంగా నిర్మించేది) ప్రకారం నడిచే దశలు అంతర్దశలు ప్రధానంగా చూసుకుంటూ ఆ దశ అంతర్దశలకు సంబంధించిన దానికి తగిన పరిహారాలు పాటించుకుంటూ, దానితో పాటు ఈ గోచార ఫలితాలను చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు).

## మేషరాశి

అశ్విని 1,2,3,4 పాదములు - భరణి 1,2,3,4 పాదములు
కృతిక 1వ పాదము

ఈవారం ప్రారంభం నుంచి చివరి వరకు చంద్రుడు భాగ్య దశమ లాభ స్థానం మీదుగా ప్రయాణం చేయును. చతుర్ధ స్థానంలో ఉచ్ఛ స్థితి గురుడు, పంచమ కేతువు, లాభ రాహువు, షష్ఠ నీచ స్థానంలో శుక్రుడు, సప్తమ నీచ స్థాన రవి, అష్టమ స్వక్షేత్రంలో కుజ, వ్యయ శని, అష్టమ బుధ మొదలైన అంశాల్ని పరిగణిస్తే విద్యా పరమైన విషయాలు చాలా అనుకూలంగా ఉంటాయి, ముఖ్యంగా ఉన్నత విద్య,, కుటుంబం, కుటుంబ పరిస్థితులు, తల్లి యొక్క ఆరోగ్యం, పెద్దలకి సౌకర్యాలు, ఆధ్యాత్మిక ప్రయాణాలు, ఉన్నత విద్య ప్రయత్నాలు ఆశాజనకంగా ఉంటాయి. వారం మధ్యలో వృత్తిపరంగా కృషి అధికం బాధ్యతలు పెరుగుతాయి, వృత్తి పరమైన ప్రదేశాలలో ఆధ్యాత్మిక ఏర్పాట్లు కొరకు శ్రమ, పెద్దలను కలుస్తారు ఆశీర్వచనాలు తీసుకుంటారు అభివృద్ధికరంగా ముందుకు సాగుతారు. వారం చివరిలో ఆశించిన ఫలితాలు మిత్రుల తో ప్రయోజనకరంగా ఉంటాయి,

## వృషభరాశి

కృతిక 2,3,4 పాదములు - రోహిణి 1,2,3,4 పాదములు
మృగశిర 1,2 పాదములు

వారం ప్రారంభం నుంచి చివరి వరకు తృతీయాధిపతి అయిన చంద్రుడు అష్టమ నవమ భాగ్య రాశుల మీదుగా ప్రయాణం చేస్తాడు. తృతీయంలో అష్టమ లాభాధిపతి అయిన గురుడు ఉచ్ఛ స్థితిలో, పంచమ శుక్రుడు, షష్ఠ రవి రెండు నీచస్థితి, మధ్యలో వృశ్చిక స్వక్షేత్ర కుజుడు బుధతో యుతి, లాభ స్థితిలో శని మొదలైన విషయాల్ని పరిగణలోకి తీసుకుంటే స్నేహ సంబంధాల విషయంలోనూ ప్రయాణాలలోనూ,నూతన పరిచయాలలోనూ, మధ్యవర్తిత్వంలోనూ, కొత్త అగ్రిమెంట్స్ సైన్ చేసేటప్పుడు, వారసత్వపు ఆస్తులు, ఆకస్మిక ఖర్చులు మొదలైన విషయాలలో హడావిడి నిర్ణయాలని అధిగమిస్తూ ముందుకు వెళ్లాలి. మిత్రుల సహకారంతో నూతన అవకాశాలు, ప్రారంభాలు ఆలోచనలు చేస్తారు. ముఖ్య ప్రయాణాలు, అగ్రిమెంట్లు వాయిదా పడిన టెన్షన్ పడకూడదు. వారం మధ్యలో దూర ప్రయాణాలు, పెద్దల సహకారం, ఉన్నత విద్య అంశాలు అనుకూలం

## మిధునరాశి

మృగశిర 3,4 పాదములు - ఆరుద్ర 1,2,3,4 పాదములు
పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభం నుంచి చివరి వరకు అధిపతి అయిన చంద్రుడు సప్తమ అష్టమ స్థానముల మీదుగా ప్రయాణిస్తాడు. సప్తమ రాజ్యాధిపతి గురుడు ద్వితీయ స్థానంలో సంచారం. షష్ట స్థానంలో కుజ బుధ యుతి, మొదలైన అంశాల్ని పరిగణలోకి తీసుకున్నట్లయితే గుర్తింపు గౌరవం పెరుగుతుంది, ఆర్థిక విషయాలు మాట విలువ అనుకూలంగా ఉంటాయి, వృత్తి పరంగా అభివృద్ధి పరంగా ఉంటుంది, భాగస్వామ్య వ్యవహారాలు, ఆర్థిక అంశాలలో వ్యాపార వ్యవహారాలు మీకు అనుకూలంగా ఉంటాయి. ముఖ్యమైన విషయాల మీద పై చేయి అవుతుంది. వారం మధ్యలో వాగ్దానాలు చేస్తే ఇప్పుడు జాగ్రత్తగా ఉండాలి ముఖ్యమైన విషయాలలో జాగ్రత్తతో నిర్ణయాలు తీసుకోవాలి. రావలసిన ధనము సమయానికిఅందకపోవడం వల్ల ప్రశాంతత తక్కువగా ఉంటుంది. వారం చివరిలో విద్యాపరంగా విదేశీ వ్యవహారాల్లోనూ, వృత్తిపరంగా దూర ప్రయాణాలు

## కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము - పుష్యమి 1,2,3,4 పాదములు
ఆశ్లేష 1,2,3,4 పాదములు

ప్రారంభం నుంచి చివరి వరకు రాశ్యాధిపతి అయిన చంద్రుడు షష్ఠ సప్తమ అష్టమ స్థానముల మీదుగా ప్రయాణం. రాశిలోనే ఉచ్ఛ స్థాన గురుడు. స్వక్షేత్రమైన పంచమ స్థానంలో కుజడు, బుధునితో యుతి. మొదలైన విషయాలు పరిశీలించగా బంధు వర్గంతో అభిప్రాయ బేధాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి ఆరోగ్యమునకు సంబంధించిన ఖర్చులు అధికంగా ఉంటాయి మీ నిత్య జీవితంలో మీయొక్క దినచర్యలో మార్పులు చేసుకోవడానికి శ్రద్ధ చూపిస్తారు మానసిక ఆరోగ్యం పెంపొందించుకునే విధంగా కృషి చేస్తారు యోగా మెడిటేషన్ మొదలైన వాటి మీద శ్రద్ధ తీసుకుంటారు మీకు మానసిక ప్రశాంతతను చేకూరిస్తాయి. వారం మధ్యలో స్నేహ సంబంధాల విషయంలో శ్రద్ధ చూపిస్తారు. ముఖ్యమైన కార్యక్రమాలు సమయానికి పూర్తి చేసుకోవడానికి ఆరాట పడతారు. సంఘంలో గుర్తింపు గౌరవం,

## సింహరాశి

మఖ 1,2,3,4 పాదములు - పుబ్బ 1,2,3,4 పాదములు
ఉత్తర 1వ పాదము

వారము ప్రారంభము నుంచి చివరి వరకు వ్యయాధిపతి అయిన చంద్రుడు పంచమా షష్ఠ సప్తమ స్థానములమీదుగా ప్రయాణము, వ్యయ స్థానములో ఉచ్ఛలో పంచమ అష్టమాధిపతి గురుడు చతుర్ధములో స్వచ్ఛ క్షేత్రములో కుజుడు, బుధునితో యుతి. ఫలితంసములు గమనించగా సంతాన సంబంధమైన విషయాల కొరకు ఉపాసనని పెంచుకునే దిశగా ఖర్చులు అధికంగా ఉంటాయి అవి మానసిక ప్రశాంతతను పెంపొందించే విధంగా ఉంటాయి దీర్ఘకాలిక పెట్టుబడుల కొరకు ఆలోచనలు చేస్తారు. లాటరీలు మొదలైన వాటి మీద ఆసక్తి ఉన్నప్పటికీ తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇష్ట పడిన వ్యక్తుల కొరకు విందు వినోదాల కొరకు, ఆధ్యాత్మిక ఆలోచనల కొరకు ధనాన్ని ఖర్చు చేస్తారు. వారము మధ్యలో పూర్వ రుణములు తీరుస్తారు, న్యాయ సంబంధమైన అంశములు ఆరోగ్య విషయాలు శ్రద్ధ. నిత్య జీవిత కార్యక్రమాలు లో మార్పులు చేసుకుంటారు

## కన్యారాశి

ఉత్తర 2,3,4 పాదములు - హస్త 1,2,3,4 పాదములు
చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభం నుంచి చివరి వరకు లాభాధిపతి అయిన చంద్రుడు చతుర్ధ పంచమ షష్ఠ స్థానముల మీదుగా ప్రయాణం. లాభ స్థానంలో చతుర్ధ సప్తమాధిపతి అయిన గురుడు ఉచ్ఛ స్థాన స్థితి. తృతీయంలో స్వక్షేత్రంలో కుజుడు, బుధుని యుతి. ఫలితంశములు గమనించగా విద్యాపరమైన విషయాలు గృహ వాహన విషయాలు ఆనందాన్ని స్థాయి, సంతానం యొక్క అభివృద్ధి, విందు వినోదాలు, ఆత్మీయ వ్యక్తుల కలయిక, ఉపాసన మొదలైన విషయాలు మీకు ఆనందాన్ని స్థాయి. బంధు వర్గంతో ఆనందంగా గడుపుతారు. భాగస్వామి యొక్క అభివృద్ధి మీకు ఆనందాన్నిస్తుంది వారితో అభిప్రాయ భేదాలు ఏమన్నా ఉన్నా తొలగిపోతాయి ప్రియమైన వ్యక్తులతో ఒక చక్కని నిర్ణయానికి వస్తారు. వారం చివరిలో ఇంతకుముందు మీ దగ్గర రుణములు తీసుకున్న వారి చెల్లిస్తారు, శత్రు రోగ ము లపై విజయం సాధిస్తారు.

## తులారాశి

చిత్త 3,4 పాదములు - స్వాతి 1,2,3,4 పాదములు
విశాఖ 1,2,3 పాదములు

ప్రారంభం నుంచి చివరి వరకు రాజ్యాధిపతి అయిన చంద్రుడు తృతీయ చతుర్ధ పంచమ స్థానముల మీదుగా ప్రయాణం, తృతీయ షష్ఠాధిపతి అయిన గురుడు ఉచ్ఛరాశి అయిన కర్కాటకంలో, ద్వితీయంలో స్వక్షేత్రస్థిత కుజ, బుధుని యుతి. మొదలైన విషయాలలో గమనించగా వృత్తి చేసే ప్రదేశాలలో వ్యక్తుల యొక్క సహకారాన్ని కోరకుండా పనులు సాధించుకోవడానికి చేసే ప్రయత్నాల వల్ల మీ యొక్క గౌరవం విలువలు పెరుగుతాయి. తమ సహకారం తీసుకోనందుకు ఆత్మీయులైన వ్యక్తులకి కొంత అలక వహించే అవకాశం ఉంది. మీ శక్తి సామర్థ్యాలతో అనుకున్న పనులు అనుకున్న సమయానికి పూర్తి చేయడానికి వృత్తిపరంగా విశేషంగా కృషి చేస్తూ ముందుకు వెళతారు. స్థిర నిర్ణయాలు, దగ్గర ప్రయాణాలు, వృత్తిపరమైన విషయాలలో పనులు సాధన. వారం మధ్యలో గృహ వాహన కొనుగోలు కొరకు లోన్లు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తారు,

## వృశ్చిక రాశి

విశాఖ 4వ పాదము - అనురాధ 1,2,3,4 పాదములు
జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

వారం ప్రారంభం నుంచి చివరి వరకు నవమ ధిపతి అయిన చంద్రుడు ద్వితీయ తృతీయ చతుర్ధ స్థానం ల మీదుగా ప్రయాణం. నవమ స్థానంలో ద్వితీయ పంచమాధిపతి అయిన గురుడు, స్వక్షేత్రమైన జన్మరాశిలోనే కుజుడు, బుధునితో యుతి, ఫలితంశ ములు గమనించగా ఆర్థిక విషయాలు అనుకూలంగా ఉంటాయి, మాట గౌరవాన్ని పెంపొందించుకునే ముందుకు వెళ్లాలి. విద్యా విషయాలు, దూర ప్రయాణాలు, తండ్రి పెద్దల సహకారం మొదలైన విషయాలలో మాటల వల్ల గౌరవం తగ్గకుండా చూసుకోవాలి, వారం మధ్యలో వ్యక్తుల సహకారం బావుంటుంది, స్థిర నిర్ణయాలు నూతన విషయాలు, శక్తి సామర్థ్యాలను కూడా పెంపొందించుకుంటూ ముందుకు వెళతారు. దగ్గర ప్రయాణాలకు అవకాశం. ముఖ్యంగా కుటుంబముతో కలిసి ఆధ్యాత్మిక ప్రయాణాలు ఆకస్మికంగా ఉంటాయి. వారం చివరిలో పంతం పౌరుషం పెరుగుతాయి

## ధనస్సు రాశి

మూలా 1,2,3,4 పాదములు -
పూర్వాషాడ 1,2,3,4 పాదములు - ఉత్తరాషాడ 1వ పాదము

వారం ప్రారంభం నుంచి చివరి వరకు అష్టమాధిపతి అయిన చంద్రుడు లగ్న ద్వితీయ తృతీయ స్థానముల మీదుగా ప్రయాణం. అష్టమ స్థానంలో లగ్న, చతుర్ధాధిపతి అయిన గురుడు ఉచ్ఛలో కర్కాటక రాశి. వ్యయ స్థానములో స్వక్షేత్ర కుజుడు,బుధుని తో యుతి. ఫలితాంశములు గమనించగా ఆరోగ్య విషయంలో తగిన శ్రద్ధ తీసుకుంటారు అనవసరమైన ఖర్చులను నియంత్రించాలి. విద్యాపరంగా అభివృద్ధి కొరకు ప్రయత్నాలు చేస్తారు. మాటల వల్ల కుటుంబ సభ్యులతో ఘర్షణ రాకుండా జాగ్రత్త వహించాలి. గౌరవాన్ని పెంపొందించుకునే దిశగా కృషి చేస్తూ గృహ వాహన సౌఖ్యాల కొరకు ఖర్చులు అధిక చేస్తారు. శ్రమ అధికంగా ఉంటుంది. పాత ఇంటిని రిపేరు చేయడం కొరకు ప్రయత్నం చేస్తారు. విద్యాపరంగా నూతన విషయాలు తెలుసుకుంటారు. ఆధ్యాత్మిక వ్యక్తుల కలయిక ఆనందాన్నిస్తుంది.

## మకరరాశి

ఉత్తరాషాడ 2,3,4 పాదములు - శ్రవణం 1,2,3,4 పాదములు
ధనిష్ఠ 1,2 పాదములు

వారం ప్రారంభం నుంచి చివరి వరకు సప్తమాధిపతి అయిన చంద్రుడు వ్యయ జన్మ ద్వితీయ రాశుల యందు సంచారం, తృతీయ వ్యయాధిపతి అయిన గురుడు సప్తమములు కర్కాటక రాశిలో ఉచ్ఛ. లాభ స్థానంలో స్వక్షేత్రంలో కుజుడు బుధునితో యుతి. ఫలితాంశములు గమనించగా జీవిత భాగస్వామి ఆరోగ్యం కొరకు, లేదా ఆనందము షాపింగ్ కొరకు ఖర్చులు అధికం చేస్తారు. సంఘంలో గుర్తింపు గౌరవం పలుకుబడి పెరుగుతాయి. సహోదరులకు ధనాన్ని ఖర్చు చేయడం వల్ల ఆత్మీయతను అభిమానాలను పెంపొందించుకుంటారు. జీవితభాగ స్వామితో కలసి దూర ప్రయాణాలు విదేశీ వ్యవహారాల కొరకు చర్చలు అవకాశాలు. వారం మధ్యలో కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి, వృత్తిలో నిర్ణయాలు బావుంటాయి. వ్యక్తిగత శ్రద్ధ పెరుగుతుంది జీవిత భాగస్వామి సహకారం బాగుంటుంది. ఆర్థిక, అంశాలు అత్తమామలతో అనుకూలతలు.

## కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు - శతభిషం 1,2,3,4 పాదములు
పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభం నుంచి చివరి వరకు షష్ఠాధిపతి అయిన చంద్రుడు లాభ వ్యయ జన్మరాశి సంచారం, లాభా ధిపతి ద్వితీయాధిపతి అయిన గురుడు షష్ఠ స్థానంలో, స్వక్షేత్రమైన వృశ్చికంలో రాజ్య స్థానకుజుడు, బుధునితో యుతి. ఫలితాంశములు గమనించగా విద్యార్థులు పోటీలలో నెగ్గుతారు ప్రత్యర్థుల మీద విజయం సాధిస్తారు అధిక శ్రమతో అనుకున్న ఫలితాలు సాధించగలుగుతారు ఆర్థిక విషయాలు అనుకూలంగా ఉంటాయి. డైలీ లైఫ్ రొటీన్ లో మార్పులు, చిన్ననాటి మిత్రులను కలుస్తారు మంచి చర్చలు చేస్తారు. మధ్యలో నిద్రలేమి అనవసర ఖర్చులు మొదలైనవి అధిగమించాలి. దూర ప్రయాణాలకు అవకాశం. ఆరోగ్యమే తగిన శ్రద్ధ తీసుకోవాలి. అనవసర పెట్టుబడుల కొరకు రుణములు చేయడం వల్ల గౌరవం తగ్గే అవకాశం ఉంది కాబట్టి రుణములు చేసే ముందు జాగ్రత్త అవసరం. వ్యక్తులతో ఘర్షణలకు దూరంగా ఉండాలి,

## మీన రాశి

పూర్వాభాద్ర 4వ పాదము -
ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు - రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభం నుంచి పంచమాధిపతి చంద్రుడు దశమ లాభ వ్యయ స్థానముల మీదుగా సంచారము. లగ్న రాజ్యాధిపతి అయిన గురుడు ఉచ్ఛ రాసి అయిన కర్కాటకములో పంచమ స్థానములో. భాగ్యాధిపతి అయిన కుజుడు స్వక్షేత్రములో, బుధునితో యుతి. ఫలితాంశములు గమనించగా గౌరవాన్ని పెంపొందించుకుంటూ వృత్తిపరమైన విజయ సాధన కొరకు అధిక శ్రమతో ముందుకు వెళతారు. సంతాన అభివృద్ధి కరంగా ఉంటుంది ఆలోచనలు అనుకూలంగా ఉంటాయి. అధికశ్రమ బాధ్యతలు ఉన్నప్పటికీ వృత్తిలో అభివృద్ధి. వారం మధ్యలో సంతానం అభివృద్ధికరంగా ముందుకు వెళుతుంది ఆలోచనలు అనుకూలంగా ఉంటాయి ఆర్థిక విషయాలు ఉపాసన విందు వినోదాలు చిన్ననాటి మిత్రుల కలయిక ఆనందాన్ని ఇస్తాయి. ప్రియ-ంమైన వారి ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. వారం చివరిలో భూ సంబంధమైన కొనుగోలు అమ్మకాలు,

నిర్వాహణ : స్వర్ణ కంకణ సన్మానిత, జ్యోతిష చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
డా. ఈడ్పుగంటి పద్మజారాణి
9849252852 - 7506976164 - padma.suryapaper@gmail.com



సూర్య
www.suryaa.com
26.10.2025




ఫరియా